ట్రాన్స్ఫార్మర్ దొంగల అరెస్ట్ 3

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక

పల్లెలపై పట్టింపేది- చిల్లి గవ్వలేక గ్రామపంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తం 6

సూర్యాపేట శుక్రవారం 09-08-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 166 పేజీలు: 4 వెల: రూ.1/-



## అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన

- కాగ్నిజెంట్,చార్లెస్ స్క్వాబ్ తదితర సంస్థలకు స్వాగతం
- బిజీ బిజీగా గడుపుతున్న రేవంత్ రెడ్డి
- పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా ఒప్పందాలు
- డల్లాస్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం
- మహాత్ముడికి గనంగా నివాళులు

హైదరాబాద్,ఆగస్ట్8(( నిజం చెపుతాం న్యూస్ )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా అమెరికాలో వివిధ బహుళజాతి సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 3న అమెరికా వెళ్లిన సీఎం ఇప్పటి వరకు ఐదు రోజుల వ్యవధిలో 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ క్రమంలో టెక్సాస్ చేరుకున్న సిఎం బృందం డల్లాస్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద నివాళి అర్పించింది. పూలమాలు వేసిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీదర్ బాబు,

➤ మిగతా 2వ పేజిలో..

## బెంగాల్ మాజీ సిఎం..కమ్యూనిస్ట్ దిగ్గజం బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత



కోల్‌కతా,ఆగస్ట్8(( ( నిజం చెపుతాం న్యూస్ )

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు శిఖరం బుద్ధదేవ్ భట్టాచార్జీ (80) తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా శ్వాసకోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన.. కోల్‌కతాలోని తన నివాసంలో కన్నుమూశారు. గతేడాది న్యుమోనియా సోకడంపాటు పలు అనారోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో తరుచూ ఆస్పత్రికి వెళ్లి వస్తుండేవారు. అయితే గురువారం నాడు ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు లోనైన బుద్ధదేవ్ మృతిచెందారు. పెద్దాయన ఇకలేరన్న వార్తతో కుటుంబ సభ్యులు, అభిమానులు, సీపీఎం కార్యకర్తలు, నేతలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కాగా.. భట్టాచార్జీకి భార్య మీరా, కుమారుడు సుచేతన్ ఉన్నారు. మార్చి1, 1944న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన బుద్ధదేవ్.. కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో ఉన్నత చదువులు చదివారు. బెంగాల్ సాహిత్యం చదివిన ఆయన.. ఉపాధ్యాయుడిగా కెరీర్ మొదలుపెట్టారు. ఇక ప్రజాసేవే లక్ష్యంగా 1966 రాజకీయాల్లోకి వచ్చి.. పలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 1968లో జరిగిన వియత్నాం ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. ఈ క్రమంలోనే.. 1968లో యువజన విభాగం అయిన డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రమోద్ దాస్‌గుప్తా.. బుద్ధదేవ్‌కు గురువు అని చెప్పుకుంటూ ఉంటారు. 1977లో కాశీపూర్-బెల్గాచియా నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. మొదటిసారే గెలవడమే కాదు.. సమాచార శాఖా మంత్రిగా పదవి కూడా దక్కించుకున్నారు. 1982లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోసిపూర్ నియోజకవర్గం నుంచి 1982లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత.. 1984లో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1987లో జాదవ్ పూర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈసారి కూడా.. మొదటిసారి మాదిరిగానే సమాచార శాఖ మంత్రిగా పనిచేశారు. 1991లో సమాచార శాఖతో పాటు సాంస్కృతిక వ్యవహారాలు, పట్టణాభివృద్ధి, మునిసిపల్ వ్యవహారాల శాఖలకు మంత్రిగా తన కర్తవ్యాలను నిర్వర్తించారు. అలా పార్టీకి విధేయుడిగా ఉండటంతో పాటు.. పోటీచేసిన నియోజకవర్గానికే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయనపైన అవినీతి ఆరోపణలు కూడా ఉన్నాయని అప్పట్లో పెద్ద చర్చే జరగడం.. కొన్ని నెలల వ్యవధిలోనే తిరిగి జ్యోతిబసు మంత్రివర్గంలో చేరారు. 1996 ఎన్నికల్లో గెలిచిన తర్వాత జ్యోతిబసుకు అనారోగ్యంతో బాధపడుతుండటంతో నాడు సీనియర్‌గా ఉన్న భట్టాచార్జీకి డిప్యూటీ సీఎం, హోం శాఖ కూడా బాధ్యతలు కూడా అప్పగించారు. 2000లో బసు రాజకీయాలకు దూరమైన తర్వాత బుద్ధదేవ్ దశ తిరిగింది. ఆ తర్వాత పార్టీకి అన్నీ తానై 2001 ఎన్నికల్లో పార్టీని గెలిపించి.. తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారు.

➤ మిగతా 2వ పేజిలో..

## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం



- రెపోరేటులో మార్పు లేదన్న ఆర్‌బిఐ
- యూపిఐ చెల్లింపుల్లో 5 లక్షల వరకు అనుమతి
- వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

ముంబై,ఆగస్ట్8( నిజం చెపుతాం న్యూస్ )

విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేర్పులు చేయకుండా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. పరపతి విధాన కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కూడా రెపో రేటును ఆర్‌బీఐ యథాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. ఆర్‌బీఐ బెంచ్‌మార్క్ వడ్డీ

➤ మిగతా 2వ పేజిలో..

## సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

### 26 గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ పరుగులు

నల్లగొండ,ఆగస్ట్8(( నిజం చెపుతాం న్యూస్ )

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతున్నది. దీంతో 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. 22 గేట్లు 5 అడుగులు, 4 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి నీటిని విడిచిపెడుతున్నారు. సాగర్‌లోకి 2.53 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. 2.69 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగుకాగా ప్రస్తుతం 585.30 అడుగులుగా ఉన్నది. ప్రాజెక్టు గరిష్ట నీటి నిల్వ 312.50 టీఎంసీలు కాగా, ఇప్పుడు 298.30 టీఎంసీలుగా నమోదయింది. సాగర్ నుంచి భారీగా

➤ మిగతా 2వ పేజిలో..



## పార్టీ కోసం కష్టపడ్డవారికి నామినేటెడ్ పదవులు

- త్వరలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమం
- వైసిపి ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని నిర్ణయం
- పోలవరం, అమరావతి నిర్మాణాలపై చర్చ
- తెలంగాణలో పార్టీ బలోపేతంపైనా దృష్టి
- ప్రజల భాగస్వామ్యంతో త్వరలో జన్మభూమి-2
- టీడీపీ పొలిట్‌బ్యూరో సమవేశంలో కీలక నిర్ణయాలు

అమరావతి,ఆగస్ట్8(( నిజం చెపుతాం న్యూస్ )

టీడీపీ పొలిట్‌బ్యూరో సమవేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది.. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు.. కార్యకర్తలకు నామినేటెడ్ పదవులిచ్చి వారికి సముచిత స్థానం కల్పించాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించిందన్నారు.. పార్టీ కోసం పని చేసిన నేతలు.. కార్యకర్తలను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కోసం పని చేసినవారి జాబితా ఇప్పటికే పార్టీ వద్ద ఉంది. పార్టీ బలోపేతం కోసం పని చేసిన కార్యకర్తలకు మంచి స్థానం కల్పించే దిశగా కసరత్తు చేస్తున్నాం. సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నాం అన్నారు.. ఇక, పోలవరం, అమరావతి నిర్మాణాలపై చర్చ జరిగింది. ఈ రెండు ప్రాజెక్టులను గత ప్రభుత్వం విధ్వంసం చేసింది. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రానికి జరిగే మేలు గురించి చర్చించాం.. కేంద్రం అందించిన సాయంపై పొలిట్ బ్యూరో హర్షం వ్యక్తం చేసిందన్నారు. మరోవైపు.. టీడీపీ హయాంలో పెండింగులో ఉన్న నీరు-చెట్టు బిల్లుల చెల్లింపులపై చర్చించామన్నారు పల్లా శ్రీనివాస్ రావు.. వైసీపీ చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే అంశం మీద మాట్లాడుకున్నామని వెల్లడించారు.. వైసీపీ ఫేక్ ప్రచారాన్ని తిప్పికొడతామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాజధాని, పోలవరం నిర్మాణం, నామినేటెడ్ పోస్టులు, నదుల అనుసంధానంపై చర్చించామని పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. నీరు, చెట్టు బిల్లులపై చంద్రబాబు ఆరా తీశారని చెప్పారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించిన టీడీపీ నాయకులు, ప్రజలకు పొలిట్ బ్యూరో తరఫున ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ విధ్వంసక పాలన, ఫేక్ ప్రచారంపై సమర్ధవంతంగా తిప్పి కొట్టాలని నిర్ణయం తీసుకున్నామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టుదల ఈ రాష్ట్రానికి అవసరమని ప్రజలు ఎన్డీఏ కూటమిని గెలిపించారని మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు అన్నారు. పార్టీ నాయకులను, పార్టీని అనుసంధానం చేస్తామని వివరించారు.

## బిజెపితో బంధమా..విలీనమా..

- కెసిఆర్ అడుగులు హస్తిన వైపు పడేనా?
- బిఆర్ఎస్, బిజెపిల రాజకీయాలపై సర్వత్రా చర్చ





హైదరాబాద్,ఆగస్ట్8( నిజం చెపుతాం న్యూస్ )

పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులు అయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటంబం భరించకోలేక పోతున్నది. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత జైలకు వెళ్లడం వంటి విషయాలు కెసిఆర్‌ను పుండులాగా సలుపుతున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్ఎస్ తట్టుకోలేక పోతోంది.ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగు తోంది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లుతెలుస్తోంది. ఇక్కడ బిఆర్ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యనే అని గుర్తించాలి.

ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. ఇందులో భాగంగా కేంద్రంతో సఖ్యతగా ఉంటూ కవితను విడివంచుకోవడం.. .బిఆర్ఎస్ మద్దతను బిజెపికి తెలపడం. అయితే దీనివల్ల కేవలం కవిత మాత్రమే బయటకు రావచ్చు. కానీ అధికారం దక్కదు. అందుకే ఎన్‌డిఎలో చేరేందుకు స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడం అంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్ఎస్, బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు తన్నుకు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. **మొదటి పేజి తరువాయి** బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి.అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గత నెలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారు. కొన్ని కీలక సమావేశాలు ఉన్నప్పటికీ వారు ఢిల్లీలో మకాం వేశారు. వారు ఎవరితో సమావేశమయ్యారో ఎవరికీ తెలియదు. వీరి ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి..సిపిఎం



పోడూరు ఆగస్టు 8,నిజం న్యూస్ ప్రతినిధి.రైతులకు నష్టపరిహారం చెలించాలని సి పి ఎం పార్టీ మండలకార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పలు గ్రామాల్లో వరిచేలను పరిశీలించారు.ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అకాల వర్షాలవల్ల ముంపుకు గురైన వరి చేలకు ఎకరాకు రూ. 20 వేలు నష్టపరిహారం చెలించాలని డిమాండ్ చేసారు.నక్కలడ్రైన్ వల్ల ముంపుకుగురై ప్రతీసంవత్సరం రైతులు నష్టపోతున్నారని అయన ఆవేదన వ్యక్తంచేశారు. నక్కలకాలవని ఆదునీకరించి రైతులను ఆదుకోవాలనికోరారు. ఈ కార్యమం లో మండల నాయకులు బొంతు శ్రీను, రాపాక వెంకటేశ్వర్లు, మరియు రైతులు పాల్గొన్నారు.

## బెంగాల్ మాజీ సిఎం..కమ్యూనిస్ట్ దిగ్గజం బుద్దదేవ్ భట్టాచార్య కన్నుమూత

➢ మొదటి పేజి తరువాయి

ఆ తర్వాత జరిగిన 2006 అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీపీఎం గెలుపులో ప్రధానపాత్ర పోషించారు. దీంతో రెండోసారీ సీఎంగా ఎన్నికయ్యారు. అలా.. జ్యోతిబసు తర్వాత ముఖ్యమంత్రిగా మంచి పేరు సంపాదించుకున్న భట్టాచార్జీ.. నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలు, సంస్కరణ లతో పార్టీ ఓటమిని చవిచూసింది. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పటికీ సాధారణ జీవితాన్నే గడుపుతూ వచ్చారు. బాలీగంజ్‌లోని చిన్న ఇంట్లోనే నివసించడం, సీఎంగా కూడా ఇక్కడ్నుంచే విధులు నిర్వర్తించడం ఈయన ప్రత్యేకత. ఆఖరికి అదే ఇంటిలోనే తుదిశ్వాస కూడా విడిచారు. సాధారణ కార్యకర్తతో మొదలైన ఆయన జీవితం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే వరకూ వెళ్లింది. రెండు దఫాలుగా సీఎంగా పనిచేసిన భట్టాచార్జీ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జ్యోతిబసు తర్వాత రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఈయన పేరు ఎక్కువగా వినిపించేది. 34 ఏళ్ల పాటు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్ట్ పాలన సాగగా.. ఇందులో బుద్ధదేవ్ పాత్ర కీలకం. మమతాబెనర్జీ నేతృత్వంలోని తృణముల్ కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం సాధించినప్పుడు 2011 ఎన్నికల్లో భట్టాచార్జీ సీపీఎంకు అన్నీ తానై ముందుకు నడిపించారు. ఈయన హయాంలో జరిగిన సింగూర్ టాటా నానో వివాదం, నందిగ్రామ్ హింస ఎప్పటికీ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరని చెబుతుంటారు. ఇదిలా ఉంటే జనవరి 2022లో నాటి కేంద్ర మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను అందించగా.. అవార్డును తిరస్కరించారు. ఆయన మృతకి కమ్యూనిస్ట్ నేతలు సతాపం ప్రకటించారు.

## అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన

➢ మొదటి పేజి తరువాయి

కోమటిరెడ్డిలు శ్రద్ధాంజలి ఘటించారు. ఇక ఒప్పందాల్లో భాగంగా కాగ్నిజెంట్ సంస్థ త్వరలో హైదరాబాద్ లో అతిపెద్ద క్యాంపస్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ క్యాంపస్ ఏర్పాటు అయితే 15 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వాల్ష్ కార్రా హోల్డింగ్స్ సంస్థ వీ?హబ్ లో ఐదు మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణ స్టార్టప్?లలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆర్సీసియం సంస్థతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ద్వారా దాదాపు 500 హై? ఎండ్ టెక్ ఉద్యోగాలు లభిస్తాయి.స్వచ్ఛ బయో సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటిచింది. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా ఐదు వందల మందికి కొలువులు రానున్నాయి. మరో సంస్థ ట్రైజిన్ టెక్నాలజీస్ హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవెలప్మెంట్, డెలివరీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. హెచ్‌సీఏ హెల్త్ కేర్ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరించేందుకు అంగీకారం తెలిపింది. గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాది వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనున్నట్టు కార్నింగ్ సంస్థ వెల్లడించింది. వీవీంట్ పార్మా 400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. ఈ సంస్థ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. చా÷-లగ్గ÷స్ స్వాబ్ హైదరాబాద్ లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవెలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ఇవాళ ప్రకటించింది. ఈ సంస్థ ఇండియాలో ఎంచుకున్న మొట్టమొదటి నగరం హైదరాబాద్ కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు వరల్డ్ బ్యాంకు సంసిద్ధంతను ప్రకటించింది.

## సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

➢ మొదటి పేజి తరువాయి

వరద వస్తుండటంతో దిగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు పూర్తిగా నిండింది. జలాశయంలోకి 2.57 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 11 గేట్ల ద్వారా 2.30 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 167.9 అడుగుల వద్ద ఉన్నది. 45.77 టీఎంసీలకుగాను 35.50 టీఎంసీల నీరు నిల్వ ఉంది.నాగార్జునసాగర్ వద్ద సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలిపోయింది. ఆగస్టు 1న జరిగిన ఈ ఘటనను అధికారులు గోప్యంగా ఉంచారు. కార్మికులు షిఫ్ట మారే సమయంలో ఈ ఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పింది. సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలడంతో పంప్ హౌస్ క్షణాల్లో జల దిగ్బంధమైంది.

# ప్రపంచ నాగరికతకు మూలపురుషులు ఆదివాసీలు

శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర

పార్వతీపురం, ఆగస్ట్ 8(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రపంచ నాగరికతకు మూలపురుషులు ఆదివాసీలేనని పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక ఐటిడిఏ కార్యాలయం వద్ద గల అడవితల్లి విగ్రహం వద్ద ఘనంగా ఆదివాసి ఉత్సవం జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆదివాసీలతో కలిసి సందడిగా ఐటిడిఏకి చేరుకున్న ఎమ్మెల్యే అక్కడ అడవి తల్లి విగ్రహానికి ఐటిడిఏ పిఓ ఎస్.సేధు మాధవన్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, పాలాభిషేకం చేశారు. గిరిజన ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని అడవి తల్లిని వేడుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం కావడం ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని నింపిందన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ముందు రోజు అడవి తల్లికి పూజలు చేసి ఆదివాసి దినోత్సవానికి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరించారు. గిరిజనుల సంతోషమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని చెప్పారు. తొలుత గిరిజన



సంఘాల నాయకులు సాదర స్వాగతం పలుకుతూ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఐటీడీఏ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు.

ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎస్.సేధు మాధవన్ మాట్లాడుతూ గిరిజనులు అందరికీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంప్రదాయం ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎ. మురళీధర్, పలు గిరిజన సంఘాల నాయకులు పాలక రంజిత్ కుమార్,పల్ల సురేష్,ఆరిక చంద్రశేఖర్, ఇంటికుప్పల రామకృష్ణ, దుక్క సీతారాం, మంచాల పారమ్మ, కోలక గౌరమ్మ, బిడ్డిక రామారావు, మంచాల ఈశ్వరరావు, బిడ్డిక తమ్మయ్య, జలుమూరి మణి కుమార్, ఉర్లక నాగార్జున,మాలతీ దొర , చెల్లూరి సీతారాం, ఆరిక ప్రభాకరరావు, నిమ్మక జయరాజ్, జట్ల బంగార్రాజు, లోవరాజు, కేటీ.బాబ్జీ ,అడ్డాకుల గీతారాణి, అడారిరమణ, మధు ,బొత్తాడ గౌరి శంకర్రావు ,మండల గిరిధర్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద తయారీపై పంచాయతీ కార్యదర్శులు అవగాహన పెంపొందించుకోవాలి -డీఎల్పిఓ కే. చంద్రశేఖర్

ఏలూరు ఆగస్టు 8 (నిజం పత్రిక ప్రతినిధి) : చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై పంచాయతీ కార్యదర్శులు అవగాహన పెంపొందించుకోవాలని ఏలూరు డివిజన్ లెవెల్ పంచాయతీ అధికారి కే చంద్రశేఖర్ అన్నారు. ఎస్.డబ్ల్యూ.పి.సి డివిజన్ స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా దెందులూరు నియోజకవర్గం గోపన్నపాలెం వ్యాయామ కళాశాల ఆవరణలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు డివిజన్ డిఎల్పిఓ అధ్యక్షత వహించారు. డివిజన్లోని అన్ని మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద నుండి సంపద తయారీ పై కార్యదర్శులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కార్యదర్శులు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చెత్త నుండి సంపద కేంద్రాలను నిర్మించినప్పటికీ గత ప్రభుత్వం వాటిని వాడుకలోకి తీసుకు రాకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం దెబ్బతిన్నని అన్నారు. సంపద కేంద్రాలలో సంపద సృష్టించడం ద్వారా గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు మండలాలకు సంబంధించిన కార్యదర్శులు సంపద తయారీలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీలత, పిఓపిఆర్డి టివన్ స్వామి, పెదవేగి ఎండిఓ వెంకటరమణ, పెదపాడు ఎండిఓ సూర్య కుమార్, కార్యదర్శులు మేక శ్రీనివాస్ , దెందులూరు కార్యదర్శి చౌదరి, వినోద్ కుమార్, స్తానిష్ బాబు, శ్రీకాంత్, శివయ్య, సిహెచ్ పద్మారావు, శ్రీనివాస వర్మ, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.






# యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

➢ మొదటి పేజి తరువాయి

రేటును యథాతథంగా కొనసాగించడం ఇది 9వ సారి కావడం గమనార్హం. ద్రవ్యోల్బణం, వృద్ధి అనేవి రెండూ కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ ఆహార ధరల విషయమంలో అప్రమత్తత అవసరమని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపీసీ తొలిసారిగా సమావేశమైంది. మొత్తంగా చూస్తే ఇది 50వ సమావేశం. ఈ సమావేశంలో మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురిలో నలుగురు పాలసీ రేటును యథాతథంగా ఉంచాలనే నిర్ణయానికి అనుకూలంగా ఓటు వేశారని శక్తికాంత దాస్ చెప్పారు. ముఖ్యంగా.. సెంట్రల్ బ్యాంక్ నుంచి బ్యాంకులు డబ్బు తీసుకునే రేటు. రెపో రేటు స్థిరంగా ఉండటంతో మన రుణ వాయిదాలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండబోవు. రెపో రేటు తగ్గితే మన హోమ్ లోన్, పర్సనల్ లోన్, కార్ లోన్ వాయిదా తగ్గుతుంది. ఆర్‌బీఐ చివరిసారిగా గతేడాది ఫిబ్రవరిలో రెపో రేటును మార్చింది. ఆ తర్వాత 0.25 శాతం పెరిగి 6.50 శాతానికి చేరుకుంది. ఆహార పదార్థాల ధరలు పెరగడంతో ఏప్రిల్ - మే వరకూ స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం.. జూన్‌లో మళ్లీ పెరిగింది. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం కాగా.. ఒకటి, రెండు, నాలుగో త్రైమాసికంలో 7.2 శాతం, మూడో క్వార్టర్‌లో 7.3 శాతంగా ఉండే అవకాశం. ఆహార ద్రవ్యోల్బణం అనేది నైరుతి రుతుపవనాల కారణంగా దిగొచ్చే అవకాశం ఉంది. 2024-25లో ద్రవ్యోల్బణం 4.5 శాతం.. రెండో త్రైమాసికంలో 4.4శాతం.. మూడో త్రైమాసికంలో 4.7శాతం .. నాలుగో త్రైమాసికంలో 4.3 శాతంగా ఉండవచ్చు. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ విషయానికి వస్తే.. పరిమిత శ్రేణిలోనే ఉంది. భారత విదేశీ మారక నిల్వలు ఆగస్టు రెండు నాటికి రికార్డ్ స్థాయిలో 675 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు ఒకవైపు పెరుగు తుంటే.. బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు క్రెడిట్ డిమాండ్‌ను అందుకోవ దంలో ఇబ్బంది పడుతున్నాయి. వ్యక్తిగత రుణ వితరణలో గణనీయ వృద్ధిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. టాపప్ లోన్లు, బంగారు రుణాలను ఇవ్వడంలో ఆర్థిక సంస్థలు పెద్దగా నిబంధనలను పాటించడం లేదు. ఇలాంటి వాటిని అరి కట్టాలి. ఇక ఆర్బీఐ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ట్యాక్స్ టాక్స్ పేమెంట్లపై యూపీఐ లిమిట్‌ను పెంచుతూ నిర్ణయం తీసున్నారు. గతంలో రూ. లక్ష రూపాయలు ఉండే యూపీఐ లిమిట్‌ను రూ.5 లక్షలకు పెంచినట్టు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అంటే ఇప్పుడు యూపీఐ ద్వారా ఒకేసారి రూ. లక్ష వరకూ చెల్లించవచ్చు. కేవలం కొద్ది గంటల్లోనే చెక్ క్లియరెన్స్‌కు చర్యలు తీసుకోవాలని ఆర్‌బీఐ గవర్నర్ ప్రతిపాదించారు. పాత ఇంటి రుణంపై అదనపు రుణం తీసుకుంటున్న తీరుపై శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ట్యాక్స్ చెల్లించేవారు రూ.5 లక్షల వరకూ ఎలాంటి ఇబ్బందీ లేకుండా యూపీఐతోనే చేయవచ్చు. దీనికి ఎలాంటి అదనపు చార్జీలు వేయరు. చెల్లింపులు డెబిట్ లేదంటే క్రెడిట్ కార్డులతో చేస్తే మాత్రం కొంత చార్జీలు పడతాయి. ఆర్బీఐ ఇలా చార్జీలు పెంచడమనేది కొత్తేమీ కాదు.. గతంలోనూ పలు మార్లు పెంచింది. అంతకుముందు 2023 డిసెంబర్‌లోనే హాస్పిటల్, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ వంటి వాటికి చేసే యూపీఐ పేమెంట్ లిమిట్‌ను ఆర్బీఐ రూ. 5 లక్షలకు పెంచింది. ప్రస్తుతం పన్ను చెల్లింపుల పరిమితిని కూడా పెంచేసింది. సాధారణ యూపీఐ ట్రాన్సాక్షన్ లిమిట్ విషయంలో మాత్రం మార్పేమీ చేయలేదు. అది గరిష్టంగా రూ. లక్ష మాత్రమే ఉంది.

# ట్రాన్స్ఫార్మర్ దొంగల అరెస్ట్



2)



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 8(నిజం చెపుతాం). గత కొన్ని రోజులుగా నల్గొండ జిల్లాలోని రైతుల వ్యవసాయ పొలాల వద్ద గల ట్రాన్స్ఫార్మర్ లను డ్యామేజ్ చేసి అందులో గల కాపర్ కాయిల్స్ మరియు ఆయిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీస్.

-జిల్లా యస్.పి చరత్ చంద్ర పవార్ ఐపియస్. ? వీరి వద్ద నుండి 9 లక్షల రూపాయల నగదు, ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, నాలుగు సెల్ ఫోన్స్ స్వాదినం.

గత కొన్ని రోజులుగా నల్గొండ జిల్లాలోని వాడపల్లి, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ, వేములపల్లి, త్రిపురారం, నిడమానూర్, తిప్పర్తి, నల్గొండ, నకిరేకల్, చిట్యాల పోలీస్ స్టేషన్ ల పరిదిలోని వ్యవసాయ పొలాల వద్ద రైతులు వ్యవసాయ మోటార్ లకు కరెంట్ సప్లయ్ నిమ్మిత్తము ఏర్పాటు చేసుకున్నా ట్రాన్స్ఫార్మర్ లను లక్ష్యం గా చేసుకొని అట్టి వాటిని డ్యామేజ్ చేసి అందులో గల కాపర్ కాయిల్స్ ను మరియు అయిల్ ను దొంగిలించి ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా తమ యొక్క కారులో హైదరాబాద్ లోని పాత ఇనుము షాప్ లలో అమ్ముకుంటూ నేరాలకు పాల్పడుతున్న మూటాను నల్గొండ ఎస్పి శరత్ చంద్ర పవార్ గారి ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు గారి పర్యవేక్షణలో, మిర్యాలగూడ రూరల్ సీఐ, కె. వీరబాబు గారి ఆద్వర్యంలో వాడపల్లి ఎస్ఐ, సిబ్బంది మరియు టాస్ఫోర్స్ సిబ్బంది, సమన్వయంతో ఇట్టి నేరాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని పలు నేరాలు చేధించి తదుపరి నేరములు కాకుండా అడ్డుకొని అద్భుతమైన ప్రతిభతో పోలీస్ లపై ప్రజలకు ఉన్న నమ్మకాని మరింత పెంచడం జరిగినది. నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీస్ లకు పట్టుబడుతమనే భయాన్ని నేరస్తులకు కలిగించడం జరిగినది.

నేరస్తుల వివరములు:

1) మెగవత్ రంగా నాయక్ తండ్రి పెద తుల్స్య నాయక్, వయసు. 41 సంవత్సరాలు, కులం: లంబాడ, నివాసం. పిడుగురాళ్ల గ్రామం, పల్నాడు జిల్లా.

జటావత్ ఇమామ్ నాయక్ తండ్రి మస్తాన్ నాయక్, వయసు.30 సంవత్సరాలు, కులం: లంబాడ, నివాసం. సింగరాయపాలెం తండ గ్రామం, మాచవరం మండలం పల్నాడు జిల్లా.

3) జటావత్ మౌలాన నాయక్ తండ్రి మస్తాన్ నాయక్, వయసు.25 సంవత్సరాలు, కులం: లంబాడ, నివాసం. సింగరాయపాలెం తండ గ్రామం, మాచవరం మండలం పల్నాడు జిల్లా.

4) షేక్ జటావత్ వలీ నాయక్ తండ్రి మస్తాన్ నాయక్, వయసు. 22 సంవత్సరాలు, కులం: లంబాడ, నివాసం. సింగరాయపాలెం తండ, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.

5) కేతవత్ సునిల్ తండ్రి దీప్లా వయసు. 22 సంవత్సరాలు, కులం: లంబాడ, నివాసం. యల్మలమంధ గ్రామం, చందంపేట మండలం నల్గొండ జిల్లా.

నేరములు చేసే విధానం: పైన చూపబడిన ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు నేరస్తులు గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్ లోని సింగరేణి కాలనీ నందు నివాసం ఉంటూ తమ యొక్క సొంత కారులో హైదరాబాద్ నుండి ఉదయం సమయంలో వచ్చి రోడ్ ప్రక్కన వ్యవసాయ పోలాలలో ఉండే ట్రాన్స్ఫార్మర్ లను లక్ష్యం గా చేసుకొని, తదుపరి రాత్రి సమయంలో తమ కారులో వచ్చి అట్టి ట్రాన్స్ఫార్మర్ లని ఆఫ్ చేసి అట్టి వాటి మూతలను డ్యామేజ్ చేసి అందులో గల కాపర్ కాయిల్స్ ను మరియు అయిల్ ను దొంగిలించుకొని తమ యొక్క కారులో హైదరాబాద్ లోని తమకు తెలిసిన మూడవత్ సుజాత మరియు నరేశ్ అను పాత ఇనుము వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్ముతు అక్రమంగా సొమ్ము చేసుకునేవారు. ప్రస్తుతం వారు ఇద్దరు పరారీలో ఉన్నారు.

నేర పరిశోధనలో భాగంగా ఈ రోజు అనగా తేదీ 08.08.2024 రోజు అర్ద రాత్రి సమయంలో వాడపల్లి %ూ×% గారు గారు తన సిబ్బంధి తో కలసి పెట్రోల్లింగ్ చేయుచు నర్సాపురం రోడ్ లోని రైల్వ ట్రాక్ వద్దకు వెళ్ళేసరికి అక్కడ ఒక తెలుపు రంగు కారు పొలాల వద్ద నిలిపి యుండి దాని నందు 5 మగ వ్యక్తులు ఉండి, వారు పోలీస్ వారిని చూసి అనుమానస్పదంగా ప్రవర్తించగా, వారిపై అనుమానం కలిగి విచారించగా సదరు వ్యక్తులు తాము చేసిన నేరాలను ఒప్పుకున్నారు.

ఇట్టి కేసులను చేధించి ప్రజలకు పోలీస్ ల పై మరింత నమ్మకం కలిగేలా చేసిన మిర్యాలగూడ డి.యస్.పి రాజశేఖర్ రాజు గారి పర్యవేక్షణలో సి ఐ, మిర్యాలగూడ రూరల్ వీరబాబు, టాస్ఫోర్స్ సి.ఐ రమేష్ బాబు, వాడపల్లి ఎస్సై రవి, టాస్ఫోర్స్ యస్. ఐ మహేందర్ మరియు వారి సిబ్బంది ని అబినందించడం జరిగింది.

అరెస్టు చేసిన కేసుల వివరములు:

34 కేసులు

1. వాడపల్లి పోలీస్ స్టేషన్ లో - 11 కేసులు,
2. త్రిపురారం పోలీస్ స్టేషన్ లో -04 కేసులు
3. తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో - 03 కేసులు,
4. నల్గొండ %×× -% టౌన్ పోలీస్ స్టేషన్ లో- 03 కేసులు
5. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ %-% 2 కేసులు,
6. అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్ లో %-% 2 కేసులు
7. చిట్యాల పోలీస్ స్టేషన్ లో %-% 2 కేసులు,
8. మిర్యాలగూడ-%××% టౌన్ పోలీస్ స్టేషన్ %-% 2 కేసులు
9. నల్గొండ %× -% టౌన్ పోలీస్ స్టేషన్ లో- 01 కేసు
10. నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ లో- 01 కేసు
11. వేముపల్లి పోలీస్ స్టేషన్%-% 1 కేసు,
12. నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో %-% 1 కేసు,
13. నిడమానూర్ పోలీస్ స్టేషన్ లో %-% 1 కేసు నమోదు కావడంజరిగినది.

## మొక్కలు నాటి ఇంకుడు గుంతలు తీసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 8 (నిజం చెపుతాం)

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.. గ్రామ అధికారులు , సిబ్బందితో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి.. ఇంకుడు గుంతలు తీశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంత ప్రాధాన్యమో మన భూగర్భ జలాలు అడుగంటిపోకుండా ఉండేందుకు ప్రతీ ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం కూడా చాలా ముఖ్యం అని అన్నారు.. ప్రతిఒక్కరూ తమ ఇంట్లో మొక్కలు నాటడంతో పాటు ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం తమ బాధ్యతగా భావించాలని అన్నారు.. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా విష రోగాల వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు అన్నారు .. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛ ధనం - పచ్చదనం కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించే బాధ్యత మీరు కూడా తీసుకోవాలి అని ఆదేశించారు .. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన:.



ఏఎన్ఎం కే సరిత.

తిరుమలగిరి (సాగర్)( నిజం చెప్తాం న్యూస్)

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నేతాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది.. ఈ సందర్భంగా ఏ యన్ ఎం మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండడం వలన దోమలు వ్యాప్తి చెంది అవి కుట్టడం వల్ల వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణ ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి టీచర్స్ బి విజయలక్ష్మి, కే విజయలక్ష్మి,ఆశ నీల, విద్యార్థులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వారం



పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 8 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం,రిలీఫ్ ఫండ్ చెక్కులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చేశారు.గజం జయమ్మ,60,000,సుక్క కవిత,20,000,గట్టు యాదిరెడ్డి,15,000,మంటి పల్లి కవిత,14,000,బాతరాజు సునిత,13,500, దొంతగొని యాదయ్య,7,500,రూపాయల చెక్కులు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ,గంజి కృష్ణయ్య, గజం సత్యనారాయణ, కానుగుల యాదయ్య,సామల రాములు, జెల్ల మార్కండేయ,పెంబల్ల కృష్ణ,దేప ప్రవీణ్ రెడ్డి,గంజి వెంకటేశం,కొత్త విజయ్,రావిరాల సత్యనారాయణ,డా" గంజి వెంకటేశ్వర్లు ,పిట్ట క్రిష్ణ,సుక్క నర్సింహ్మా,ఆందోజు కరుణాకర్,గజం మదుసూదన్,తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి పేదలకు వరం,టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్



సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి.

నాంపల్లి మండలం,రేవల్లి, ఆగస్టు 8 (నిజంచెపుతాం):నాంపల్లి మండలం వేవనపల్లి,గ్రామంలో మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ ద్వార మంజూరు అయిన వంగూరి యాదయ్యా,60,000 ఏటెల్లి అంజనేయులు,27,500,రెవల్లీ లక్ష్మమ్మ,23,000,విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందుతోందని అన్నారు.వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలందరు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి చంద్రారెడ్డి,కొండేటి వెంకటయ్య,శ్రీను,గ్రామ శాఖ అధ్యక్షుడు బట్టు శ్రీశైలం యాదవ్,సీనియర్ నాయకులు తుమ్మలపల్లి లింగారెడ్డి,మేకల రాములు,కొండల్,కొండ్రెడ్డి లింగయ్య,కొట్రా ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## డిండి ఎత్తిపోతల పథకం నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి




### డిపిఆర్ ను ఆమోదించాలి..నీరు ఎక్కడి నుంచి తెస్తారో స్పష్టత ఇవ్వాలి: నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి

మునుగోడు ఆగష్టు 08 (నిజం చెపుతాం): కరువు ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు,తాగునీరు అందించేందుకు చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డి%శీ%డి ఎత్తిపోతల పథకం నిర్మాణం పనులు నిర్ణీత కాలంలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మునుగోడు మండలకేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సత్యం పాల్గొని మాట్లాడుతూ డి%శీ%డి ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల పరిధిలోని సుమారు 3.61 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు 2015లో జి.వో. 107 విడుదల చేసినప్పటికి గత ప్రభుత్వం డిటైల్స్ ప్రాజెక్టు రిపోర్ట్ (డిపిఆర్)ను ఆమోదించకుండా,పర్యావరణ అనుమతులు తీసుకరాలేకపోవడంతో జాప్యం జరిగి ఈప్రాజెక్టు విషయలో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉన్నదన్నారు. ప్రాజెక్టుకు నీరు ఎక్కడి నుంచి తీసుకొస్తారునే విషయంపై గత ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేకపోయిందని ఈ ప్రభుత్వమైనా నీరు ఎక్కడి నుంచి తీసుకొస్తారని విషయంపై స్పష్టత ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి బడ్జెట్ లోనే ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ 300 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ డిపిఆర్ అమోదం, పర్యావరణ అనుమతులు తీసుకొని నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా నల్లగొండ జిల్లాలో సుమారు 3.20 వేల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు సాగునీరు ఇచ్చే శ్రీశ్కెలం సొరంగం పనులు పూర్తిగా నిలిచిపోయినాయి. 19 ఏండ్ల క్రితం రూ.1925 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన పనులు నేటికి 4658 కోట్ల అంచనా వ్యయానికి చేరింది. 9.5 కి.మీ. సొరంగం తోవాల్సి ఉన్నప్పటికీ గత ప్రభుత్వం 10ఎండ్లలో అరకొర నిధులు కేటాయించడం వలన సొరంగం పనుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వల్ల ఎంతమాత్రం ముందుకు సాగ లేదన్నారు.దాంతో లిప్టు వల్ల మాత్రమే ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు, హైద్రాబాద్ త్రాగునీటికి సగం నీరు, సగం నీరు మాత్రమే సేద్యానికి ఉపయోగించడం వలన ఆయకట్లుకు నీరు అందటం లేదు. సొరంగం పూర్తయితే మాత్రమే సాగు, తాగు నీరు అందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా మంత్రులు చెప్పిన విధంగా 30 నెలలో శ్రీశ్కెలం సొరంగ మార్గం పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశానికి సురిగి చలపతి అధ్యక్షత వహించగా జిల్లా కార్యవర్గ సభ్యులు బలుగూరి నరసింహ, గురిజా రామచంద్రం, టి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శీను, సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య,మందుల పాండు, మాజి జడ్పీటిసి గోసుకొండ లింగయ్య, కార్యవర్గ సభ్యులు వనం వెంకన్న, ఊపునుతుల రమేష్, ఈదులకంటి కైలాష్,మాదగోని సత్తమ్మ, కాగితం వెంకన్న మునుగోడు దయాకర్, బి లాలు, దుబ్బ వెంకన్న, ఎం డి జానీ,యువజన సంఘం కార్యదర్శి బండారు శంకర్ తదితరులు పాల్గొన్నారు...

## మునుగోడు కేంద్రానికి వీధిలైట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు ఆగష్టు 08 (నిజం చెపుతాం): గౌరవనీయులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు పట్టణానికి వీధిలైట్లకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అట్టిలైట్లను ఈరోజు ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీడీవో పూజ, మునుగోడు గ్రామ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సాగర్ లింగస్వామి, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ జిట్టగోని యాదయ్య, మాజీ సర్పంచ్ పందుల నరసింహ, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్, బొల్లం వెంకన్న, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పందుల సంపత్, ఆరెళ్ళ సైదులు, సింగం గిరి, రావిరాల కుమారస్వామి, రాజు, కాటం వెంకన్న, జిట్టగోని సైదులు, మునుగోటి సాయి, దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు...

## సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పుకు నిరసనగా జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా - తాళ్లపల్లి రవి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 8(నిజం చెపుతాం). న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈ రోజు సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పుకు నిరసనగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మరియు అనేక మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.తాళ్లపల్లి రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు వలన ఎస్సీ వర్గీకరణకు ఎదురయ్యే నష్టాలను, సామాజిక న్యాయం కోసం ఇంకా పోరాడాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా తమ గళాన్ని ప్రభుత్వం మరియు ప్రజలకు వినిపించాలని ప్రయత్నించారు. జంతర్ మంతర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమం చాలా మందిని ఆకర్షించింది, వివిధ సామాజిక సంస్థలు మరియు ప్రజాస్వామిక సంఘాలు కూడా పాల్గొన్నాయి.

## అంజయ్య కుమారుడి నిర్యాణంలో పాల్గొన్న భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 8 (నిజం చెపుతాం) నాగార్జున సాగర్ నియోజకవర్గంలో నిడమనూరు గ్రామానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య కుమారుడు శ్రీహర్ష నిర్యాణం వారి నివాసం వద్ద గురువారం నిర్వహించారు. శ్రీహర్ష నిర్యాణంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీహర్ష చిత్రపటానికి ఆయన శ్రద్ధాంజలి ఘటించి పూలమాలవేసి నివాళి అర్పించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, పూనాటి లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, వింజం శ్రీధర్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, అంజయ్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. చఏ??హమీద్ షేక్

## కర్నాటి గోవిందమ్మకు ఘన నివాళి -నల్లమోతు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 8(నిజం చెపుతాం). మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల గ్రామానికి చెందిన కర్నాటి గోవిందమ్మ దశదిన కర్మలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమల వేసి నివాళి అర్పించారు. భాస్కర్ రావు వెంట దామరచర్ల మండలం మాజీ జడ్పీటీసీ ఆంగోతు లలితా హాతిరాం నాయక్, మాజీ ఎంపీటీసీలు బాలలక్ష్మీ సత్యనారాయణ, సోము సైదిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కందుల నాగిరెడ్డి, కొండారపు నాగేశ్వరరావు, కొండారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.చఏ??హమీద్ షేక్

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి భూమి పూజ



వలిగొండ ఆగస్టు 8 (నిజం చెపుతాం)

వ ు ం డ ల ం లో ని మొగిలిపాక గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సహకారంతో 21 ఫీట్ల భారీ శ్రీ ఆంజనేయస్వామి విగ్రహానికి గురువారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరగింది. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ భీమనబోయిన బిక్షపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ జడిగె బిక్షపతి, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి, మాజీ పాల సంఘం చైర్మన్ సత్తయ్య, ముత్యాలు, ఎల్లయ్య, మల్లయ్య, నరసింహ, మహేష్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాయిపల్లి వెటర్నిటీ డాక్టర్ వీడ్కోల సమావేశం.



తుర్కపల్లి,ఆగష్టు 08(నిజం చెపుతాం ):

మండలంలోని దత్తాయపల్లి గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ వెటర్నటి డాక్టర్ ఎల్. జనార్దన్ వీడ్కోలు సమావేశము గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి స్థానికలు, రైతులు పూర్తి సహాయ సహకారుల అందించారని కొనియాడారు. అదేవిధంగా పశువుల ఆరోగ్యం పట్ల వైద్యుడి సూచనలను పాటిస్తూ పశు సంపద పట్ల రైతులకు ఉన్న ఆసక్తిని తెలియజేసిందని అన్నారు. అనంతరం ఆయనను గ్రామస్తులు, రైతులు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు గ్రామపంచాయతీ నూతన స్పెషల్ ఆఫీసర్ గా నియమించబడిన డాక్టర్ జి. రామారావుకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బి నరసింహ, వీరారెడ్డిపల్లి వెటర్నరీ వైద్యులు రవి, శేఖర్, పాల సంఘం చైర్మన్ ఎద్దు నరసింహ, రైతులు గుండ సత్తయ్య, గుండ బిక్షపతి, శ్రీశైలం, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం నాడు పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేత ..



తేది. 09 ఆగస్టు 24 శుక్రవారం.. నిజం చెబుతాం న్యూస్... మిర్యాలగూడ మండలం, ఉట్లపల్లి సబ్ స్టేషన్ కు వెళ్ళు , 33%ఖఎ% లైన్ నందు మరమ్మతు పనులు చేయుచున్నందున, యాదగిరిపల్లి విలేజ్ , ఇండస్ట్రియల్ ఫీడర్ 3 ఏరియాలలో మరియు ఉట్లపల్లీ, కాల్వ పల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9.000 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడును కావున దయచేసి ఆయా గ్రామాల గృహ వాణిజ్య వ్యవసాయ పరిశ్రమ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరుతున్నాము ఇట్లు ఏఈ అమర్ సింగ్ మిర్యాలగూడ రూరల్

## ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందుకున్న చింతకింది వెంకటేశ్వర్లు



ఆలేరు ఆగస్టు 8 (నిజం చెపుతాం)

అమ్మా, నాన్న మరియు అన్నయ్య ఆశిస్సులతో ఎస్ ఎల్ పి సంస్థ అందించే కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన క్రైమ్ మిర్రర్ జర్నలిస్ట్ చింతకింది వెంకటేశ్వర్లు కు బుధవారం నాడు ఉత్తమ జర్నలిస్టుగా మెమొంటో తో పాటు,ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఈ పురస్కారాన్ని హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న,ఎల్ వి సేవా వేదిక చైర్మన్ ఎల్.వి కుమార్,హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ల చేతులమీదుగా ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని వెంకటేశ్వర్లు అందుకున్నారు.అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న,ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్,పంజాల వెంకట్ గౌడ్,తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ,ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా,ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు10,11న పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు8 (నిజంచెపుతాం):గురువారం రోజున సమస్తాన్ నారాయణపురం ఆగస్టు 10,11న భువనగిరిలో నిర్వహించే విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం మాట్లాడుతూ శిక్షణ తరగతులలో మొదటి రోజు ముస్లిం స్వాతంత్ర సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ ఉంటుందని భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ముస్లిం అమరవీరుల ఫోటోలు ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించబడతాయి.భారత రాజ్యాంగ హక్కులు లౌకికవాదం ఎదురవుతున్న సవాళ్లు అనే అంశం పై సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ శిక్షణా తరగతులను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయవలసిందిగా కోరుతూ కరపత్రాలను సంస్థాన్ నారాయణ పూరం,మండలం లో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ గౌస్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరం నాయకుడు నారాయణపూర్ ఎండి. నిజాముద్దీన్,ఎండి హషమ్, ఎండి ముస్తఫాఖాన్,ఎస్డి బాబా,ఎండి నజీమ్,ఎండి గౌస్ కురైషి, పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్టు జన్మదిన వేడుకలు.



తుర్కపల్లి, ఆగష్టు 08(నిజం చెపుతాం) :

మండలం లోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గడిపే ఇంద్రయ్య జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం తోటి జర్నలిస్టు లు ఆయన ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పెండెం రవి, అక్కారం కృష్ణ,కళ్యాణ్ కొండల్,ఎండి చాంద్ పాషా ,పల్లె నరేష్ గౌడ్,పులిగిల్ల స్వామి, కొండం నాగరాజు,తునికి శ్రీనివాస్,ఆకుల రాజ్ కుమార్ ,జివిలికపల్లి మహేష్, పృద్వీరాజు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలు



చౌటుప్పల్,ఆగస్టు8 (నిజం చెపుతాం):

తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి,

చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు చౌటుప్పల్ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్,మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, సీనియర్ నాయకులు గుమ్మడి అంజిరెడ్డి,పాశం రఘుపతి,యాట వెంకటేశం,పోలోజు గోవిందా చారి,తడక కోటేశ్వర్, గోగినేని కృష్ణ తేజ,బోసి నరసింహ, గోశిక పాండు, దూడల జంగయ్య గౌడ్,చెరుకు అశోక్ గౌడ్,సురేందర్ రెడ్డి, ఉపేంద్ర చారి,నూనె వెంకటేశం,గుర్రం నరసింహ,బోధన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బచ్చనగోని కిరణ్ యాదవ్



నారాయణపురం మండల అధ్యక్షులుగా చిలువేరు శంకర్ ని గెలిపించండిలి

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 8 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది.సమావేశానికి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్ష అభ్యర్థి బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష్య అభ్యర్థి చిలువేరు శంకర్ పాల్గొన్నారు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడుగా గెలిపిస్తే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రరెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేపప్రవీణ్ రెడ్డి,ఉప్పలనాగరాజు, బైకనినరేందర్ యాదవ్,చిలువేరు లింగస్వామి,చింతలలింగస్వామి,ఈసంశివకూమార్, వలిగోండమాదవ్,బల్గురిశివ,అబ్బు,వాజీద్,చేక్కకిరణ్,వనమేని వేంకటేష్,దుర్గం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాక బి,ఆర్,ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేతలి



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 8 (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంనికి చెందిన గీత కార్మికుడు కర్నాటి సత్తయ్య గౌడ్,మృతి చెందారు. విషయం తెలుసుకున్న బి, ఆర్,ఎస్,నాయకులు మండల ఉపాధ్యక్షులు ఆడెపు పరదేశి,గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క గాలయ్య,కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్,పూలమాల వేసి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈకార్యక్రమంలో నారాయణపురం మండల యూత్ అధ్యక్షులు ఆడెపు సురేష్ కుమార్,పద్మశాలి యువజన విభాగం మండల అధ్యక్షులు గజం శ్రవణ్,మండల యూత్ నాయకులు బొల్లపెల్లి వెంకటేష్,నరసింహ,నక్క రమేష్,అయితరాజు రాములు,రేలగడ్డ భాస్కర్,గంగాదేవి స్వామి,బయ్య రమేష్,గంగాదేవి శ్రీను కొత్త నరసింహ,ఎర్పుల మధు, తదితరులు పాల్గొన్నారు

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చౌటుప్పల్,ఆగస్టు8 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామం లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం అందజేశారు.నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరముగా మారిందని,ఈ పథకం వల్ల పేద కుటుంబాలకు ఆర్థికంగా ఆసరా అవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. లబ్ధిదారుల వివరాల్లోకి వెళ్తే నేలపట్ల గ్రామానికి చెందిన దబ్బుటీ రంజిత్ కు 32500/-,ఇట్టగోని మల్లేష్ కుమారునికి 19000/-వేల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,మరియు సీనియర్ నాయకులు గుండు మల్లయ్యగౌడ్,బక్క శ్రీనాథ్,రాము యాదవ్, రాచకొండ భార్గవ గ్రామశాఖ అధ్యక్షులు పాలమాకుల నరసింహా, యాదయ్య,తడుక వెంకటేష్,మేడి నరేష్, పబ్బు మహేష్, గంగాపురం నగేష్, పాలమాకుల నర్సింగ్,చప్పిడి సంజీవ రెడ్డి,పాలమాకుల వెంకటేష్,నరసింహ రమేష్,బావండ్లపల్లి రాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు దేవేందర్,దొడ్డి శివశంకర్,చౌట లింగస్వామి,పబ్బతి వెంకటేశ్,పాలమాకుల సంజీవ,అల్లి శేఖర్, గంగపురం శివ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తిరుమలగిరిలో జూనియర్ కళాశాల ఏర్పాటు కృషిచేసిన ఎమ్మెల్యే మందుల సామేలుకు అభినందనలు.

ఉద్యమకారుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 8 నిజం చెపుతాం

తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు అవిరాల కృషిచేసి, జీవో పొందుటకు అహర్నిశలు శ్రమించిన ఎమ్మెల్యే మందుల సామేలుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. గడచిన 30 సంవత్సరాలకు పైగా గెలిచిన ఏ ఒక్క పార్టీ ఎమ్మెల్యే కూడా చేయించని పని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా చర్చించి, ఒప్పించి నేడు జూనియర్ కళాశాల జీవో సంపాదించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మోత్కూరులో డిగ్రీ కాలేజ్ తుంగతుర్తిలో డిగ్రీ కాలేజ్ తోపాటు నిరుద్యోగుల ఉపాధి కోసం పారిశ్రామిక కేంద్రం, రుద్రమ్మ చెరువును రిజర్వాయర్ గా మార్చడం జరగనున్నట్లు తెలిపారు. దీనితో తుంగతుర్తి నియోజకవర్గం ఆశించిన మేర రీతిలో అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు రైతుల ప్రయోజనాల దుష్ట రైతు రుణమాఫీ జరుగుతున్నట్లు తెలిపారు. నూతన జూనియర్ కళాశాల ఏర్పాటు పట్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నిరంతర శ్రామికుడు ఎమ్మెల్యే మందుల సామేలుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రానున్న సంస్థ కథ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఐకమత్యంతో పనిచేసి, అత్యధిక స్థానాలు పొందుటకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 8 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధిపాఠశాల లో వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పై ఆరోగ్య విస్తరణ అధికారి రవి కుమార్ మాట్లతు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని, వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధులు ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే ఆస్కారం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బట్టిపల్లి మౌనిక, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, నరసింహచారి, ఏఎన్ఎంలు భారతి, శైలజ , ఉపాధ్యాయులు, మరియు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మన తెలంగాణ సంస్కృతిక సారథి ఆధ్వర్యంలో పిల్లలకు పాటల రూపంలో కళాకారుల బృందం వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ చాటూరి నిర్మల. మరియు టీం సభ్యులు గంటి .బిక్షపతి ,పి. రాములు. శ్రవణ్ ,పి .లక్ష్మణ్, కె. నాగలక్ష్మి ,వి .ప్రియాంక, ఇందిర, ప్రియదర్శిని , ఆశ కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారులి

# వయనాడ్ వరద బాధితులకు రాజేష్.. సహాయం.



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 8 నిజం చెపుతాం

కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయం చేయాలని మండలంలోని సిపిఎం నాయకులు త్వరగా తన వంతు సహాయంగా 500 రూపాయల ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. ఇతనితో పాటు పలువురు సహాయం చేయడానికి ముందుకు రావడం గమనార్హం.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బుర్ర శ్రీనివాస్ ఓరుగంటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

పెన్ పహాడ్ ఆగస్టు 8 నిజం చెపుతాం:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు



చేయాలి. సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని. కారోబార్. బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని. ప్రభుత్వమే కార్మికుల వేతనాలకు కేటాయించాలని. పిఆర్సి లో అర్హులుగా గుర్తించాలని కోరుతూ, సీఐటీయూ మద్దతుతో గురువారం పెన్ పహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఒక్కరోజు సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్, పెన్ పహాడ్ మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రణపంగ వెంకన్న ఇరువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామపంచాయతీ వర్కర్స్ కు ఇచ్చిన హామీని అమలు చేయాలని గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ బిల్లులు తక్షణమే అమలు చేయాలని. పంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం చెల్లించాలి వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి పది లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని ప్రమాదము లో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని వారన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని వయస్సు పైబడినదని సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారన్నారు. సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఆగస్టు 8న రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యంతోపాటు అత్యవసర సేవలైన విద్యుత్ మంచినీటి సరఫరాలను కూడా సఫాయి బంద్ పేరుతో ఒక్కరోజు సమ్మె నిర్వహిస్తామని అప్పటికి కూడా ప్రభుత్వం స్పందించకుంటే 48 గంటల నిరాహార దీక్షలు చేపడతామని తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ మండల కార్యదర్శి నకిరేకంటి నరసయ్య, గుగ్గిళ్ళ ఏడుకొండలు, వాస వెంకన్న, ఒగ్గు మట్టయ్య ,బండి లచ్చిరెడ్డి, కె పాండురంగయ్య, మాతంగి సైదులు, రాములమ్మ, రమణ, రజిత ,ఎల్లమ్మ, జాన్ నాయక్, దూదియా నాయక్, విజయ్, సైదులు, నాగరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తమ్మర రామాలయంలో రామ బంటు ఆంజనేయ స్వామికి ఘనంగా ఆకు పూజ

నారప రాజు లక్ష్మీనారాయణ అమూల్య

కోదాడ, ఆగస్టు 08 (నిజం చెపుతాం)



రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన తమ్మర రామాలయంలో రామబంటు హనుమాన్ కి ప్రముఖ ఎన్నారై నారపరాజు లక్ష్మీనారాయణ అమూల్య దంపతులచే ఘనంగా ఉదయం నుండి అభిషేకాలు ఆకు పూజ ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు సింధూరంతో విశేష పూజా కార్యక్రమాలు వేద పండితులు రామాలయ ప్రధాన అర్చకులు నరసింహ చార్యులు రాజగోపాలాచార్యుల చే ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ దంపతులు మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాలలో ఇష్ట దైవంగా కొలిచే ఆంజనేయస్వామి ని నమ్మిన వారి కోరికలు నెరవేరుతాయని కొలిచిన వారి కష్టాలు తీరుతాయని భక్తులు ఎక్కువగా దేవాలయాలను దర్శించుకుంటారని అదేవిధంగా దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మేఘన, హర్షిని నారపరాజు సుగుణాకర్ జ్యోతి, వైదేహి అనంతరామారావు ,పద్మక్క, రంగనాయకమ్మ ,కోదండ రాము, నారపరాజు రంగారావు ,కొమరగిరి రంగారావు, తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛదనం ,పచ్చదనం వన మహొత్సవకార్యక్రమం.

మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఆధ్వర్యంలో.

నేరేడు చర్ల 8(నిజం చెపుతాం న్యూస్):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేరేడుచర్ల మున్సిపాలిటీ నందు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సి పాలిటీలో వనమోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరిత మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్లు రణపంగానాగయ్య షేక్ బాషా తాళ్లూరి సాయిరాం కొదమగుండ్ల సరిత బానోతు లలిత మున్సిపల్ మేనేజర్ వీరారెడ్డి మున్సిపల్ సిబ్బంది వార్డ్ ఆఫీసర్స్ ఆర్పీలు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాని విద్యార్థులకు సీజన్ వ్యాధులపై అవగాహన



వార్డులలోని ప్రజలకు ఇంటి పరిసరాలలో దోమల నివారణ పై అవగాహన

వర్షపు నీటిపై దోమల లారా నివారణకు ఆయిల్ బాల్స్ ఉపయోగించడం

సూర్యాపేట్ ఆగస్టు 08 నిజం చెపుతా%శీ

% మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్‌లి

సూర్యాపేట పట్టణంలోని స్థానిక 1,9,14 వార్డులలో ఏర్పాటుచేసిన స్వచ్ఛతను-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు వీధి కుక్కల సంతాన నిర్మూలన, సీజనల్ వ్యాధుల అవగాహన సదస్సుల కార్యక్రమాన్ని హాజరైన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అన్నపూర్ణ శ్రీనివాస్ తోపాటు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ 9వ వార్డులో గల ప్రాథమిక పాఠశాల పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ వేసి వార్డులో గల వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేశారు కాలువలలో దోమల మందు స్ప్రే చేశారు, 1వ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్లో పిల్లలకు మరియు వార్డులోని మహిళలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు కల్పించి ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియజేశారు, 14వ వార్డు కౌన్సిలర్ పగిళ్ల సుమీల రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాల్లో నిలువ ఉన్న వర్షపు నీరు పై దోమల యొక్క లారా నిల్వ ఉండకుండా ఆయిల్ బాల్స్ వాట్లలోని వీధి కుక్కల యొక్క సంతానాన్ని నిర్మూలించుటకు ఏర్పాటుచేసిన కుక్కల యొక్క గదికి వెళ్లి చేసేటువంటి ఆపరేషన్ అలాగే వ్యాక్సిన్ డంపింగ్ యార్డ్ యొక్క తడి చెత్త ద్వారా తయారు చేసే సేంద్రియ ఎరువును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సుమంత్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, టీఎంసీ శ్వేత,వార్డ్ ఆఫీసర్లు, వార్డు జవాన్లు శ్రీనివాస్, శానిటేషన్ సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు వార్డు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరేడుచర్లలో ముత్యాలమ్మ పండగ సందర్భంగా ముస్తాబు చేసిన బొడ్రాయి .



ముత్యాలమ్మ పండుగకు ముస్తాబు చేసిన గ్రామదేవత విగ్రహం .

నేడు ముత్యాలమ్మ పండగ

నేరేడుచర్ల 8/ నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్లలో ఈనెల 9న శుక్రవారం ముత్యాలమ్మ పండుగ నిర్వహించడానికి గ్రామ పెద్దలు నిర్ణయించారు, గ్రామంలోని గ్రామదేవతల విగ్రహాలను ఆలయాలను బొడ్రాయిని రంగులు వేసి ముస్తాబు చేశారు ఈ పండగ సందర్భంగా బొడ్రాయి, ముత్యాలమ్మ బంగారు మైసమ్మ ,దాలం బాలమ్మ, కోట మైసమ్మ, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజనాలకు వెళ్ళనున్నారు,మున్సిపాలిటీ ప్రజలందరు పాడి పంటలను, పశువులను, వ్యాపారంను, చదువులను, దినదినాభివృద్ధి చేయాలని, నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా ఆశీస్సులు అందించాలని, అందరి అనారోగ్యాలను తగ్గించి ఆరోగ్యవంతులుగా చేయాలని లక్ష్యంతో ముత్యాలమ్మ పండుగ నిర్వహిస్తున్నట్లు, ప్రజలందరూ భాగస్వాములై గ్రామ దేవతల ముత్యాలమ్మ ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు కోరారు,

## ఎం డి ఆర్ స్కూల్లో విద్యార్థులకు మోటివేషన్ క్లాస్...చిట్టెం శెట్టి అనిల్ కుమార్



హుజూర్నగర్ జూలై 8 (నిజం చెపుతాం)

హుజూర్నగర్ పట్టణంలోని ఎం డి ఆర్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ స్పీకర్ చిట్టెం శెట్టి. అనిల్ కుమార్ చే మోటివేషన్ క్లాసును నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమయ్యే ఎన్నో కొత్త విషయాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరిస్తూ విద్యార్థులు కష్టపడి చదవడంతోపాటు, ఇష్టపడి చదవాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రతి విద్యార్థి జీవితంలో తను అనుకున్నది సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, ప్లానింగ్ తో ముందుకు వెళ్లాలని, ప్రతి సబ్జెక్టులోని విషయాలను బట్టి పట్టడం కాకుండా విషయాన్ని అర్థం చేసుకొని చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని, ఒత్తిడిని ఎలా జయించాలో, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగామించంలో ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.భూపాల్ రెడ్డి, ఏ ఓ నర్సిరెడ్డి, ఆర్ వెంకట్ రెడ్డి, వి. భగత్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మార్క్సిస్టు పార్టీ జాతీయ నాయకుడు మృతి పట్ల. తీవ్రత దిగ్బ్రాంతి.



నేరేడుచర్ల 8(నిజం చెపుతాం న్యూస్):

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మార్క్సిస్టు పార్టీ జాతీయ నాయకుడు బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్ సిపిఐ నాయకులు ముత్యాల భాస్కర్ బెల్లంకొండ గోవిందు మహిళా సమాఖ్య నాయకురాలు నూతన గంటి నరసమ్మ రావిరాల భ్రమరాంబ తదితరులు నివాళులర్పించారు.

## కోదాడ టు నాగార్జున సాగర్ కు ప్రత్యేక బస్సుల సదుపాయం కలదు



డిపో మేనేజర్ శ్రీ హర్ష-

కోదాడ ఆగస్టు 08 (నిజం చెపుతాం)

కోదాడ మరియు హుజుర్ నగర్ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కోదాడ డిపో నాగార్జున సాగర్ డ్యామ్ గేట్లు ఎత్తిన విషయం అందరికి తెలిసినదే అట్టి సమయంలో సాగర్ డ్యామ్ అందాలను తిలకించిడానికి మన కోదాడ డిపో నుండి తేదీ10 ఆగస్టు 2024 అనగా 2వ శనివారము మరియు ఆదివారం రోజు అనగా 2 రోజులు ప్రత్యేక %జుఇజూతీవం౦% బస్సులను నడుపుతున్నట్లు తెలియజేయుచున్నాము.ఇట్టి బస్సులు శనివారం మరియు ఆదివారం రోజులలో ఉదయం 6.00 గం లకు సూర్యాపేట నుండి బయలు దేరి నాగార్జున సాగర్ వెళుతాయి మార్గమధ్యలో సాగర్ కు దెగ్గరలో ఉన్న బుద్దవనంను కూడా చూపించడం జరుగుతుంది తిరిగి సాయంత్రం 4.00 గం.. లకు తిరుగు ప్రయాణం ఉంటుంది ఇట్టి స్పెషల్ బస్సు కు గాను అందరికి టికెట్ ఉంటుంది. లేడీస్ ఫ్రీ టికెట్ అనేది వర్తించదు. పెద్దలకు రూ. 500 /-లు గాను. పిల్లలకు రూ.300 /- లుగా పెట్టడము జరిగినది. ఆసక్తిగల పర్యాటకులు ఫోన్ ద్వారా లేదా డిపోకు వచ్చి కానీ సీట్లు బుక్ చేసుకోగలరని వారు తెలిపారు వివరాలకు బుకింగ్ ఇంచార్జి అబ్దుల్ 7780433533, హరి 9573953143,విజయ్ 9966773403,కోదాడ బస్ స్టేషన్ 9959226302 గల ఫోన్ నెంబర్స్ ను సంప్రదించగలరు.

## వైట్ హౌస్ లో మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిరాంరెడ్డి దామోదర్ రెడ్డి





సూర్యాపేట ఆగస్టు 8 నిజం చెపుతాం న్యూస్

సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సూర్యాపేట మండలం ఎల్కారం గ్రామానికి చెందిన రాజుల సైదులు అవుదొడ్డి లింగయ్య, బొగ్ర సైదులు బొగ్ర రాములు కుటుంబాలుఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డిఎల్కారం గ్రామ శాఖ అధ్యక్షులు కుంటిగోర్ల శ్రీను మిద్దె కిరణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధూపహాడ్ లో ముత్యాలమ్మ పండగ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు





పెన్ పహాడ్ ఆగస్టు 8 నిజం చెపుతాం:

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామములో గురువారం ముత్యాలమ్మ పండుగ గ్రామంలో మహిళలు బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించినారు గ్రామంలోని గ్రామదేవతల విగ్రహాలను ఆలయాలను బొడ్రాయిని రంగులు వేసి ముస్తాబు చేశారు ఈ పండగ సందర్భంగా బొడ్రాయి, ముత్యాలమ్మ బంగారు మైసమ్మ ,దాలం బాలమ్మ, కోట మైసమ్మ, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శుక్రవారం వనభోజనాలకు వెళ్ళనున్నారు, ధూపహాడ్ గ్రామములో ప్రజలందరు పాడి పంటలను, పశువులను, వ్యాపారంను, చదువులను, దినదినాభివృద్ధి చేయాలని, నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా ఆశీస్సులు అందించాలని, అందరి అనారోగ్యాలను తగ్గించి ఆరోగ్యవంతులుగా చేయాలని లక్ష్యంతో ముత్యాలమ్మ పండుగ నిర్వహిస్తున్నట్లు, ప్రజలందరూ గ్రామ దేవతల ముత్యాలమ్మ ఆశీస్సులు మహిళలు గ్రామ ప్రజలు ముత్యాలమ్మ ఆశీస్సులు పొందినారు కార్యక్రమంలో గ్రామములోని ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెలపై పట్టింపేది- చిల్లి గవ్వలేక గ్రామపంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తం




పెన్ పహాడ్ ఆగస్టు 8 నిజం చెపుతాం:

గ్రామపంచాయతీలకు నిధులు రాక కార్యదర్శుల అష్ట కష్టాలు నిధుల లేమితో పల్లెల్లో దోమల నివారణకు పిచికారి ఎట్లా? చెత్త సేకరణ ఆరా కోరాగా చేస్తున్నారు? కార్మికులకు సకాలంలో జీతాలు అందక నిరసన బాట పట్టడం ఒకపక్క అయితే? మరోపక్క చెత్త తరలించేందుకు ట్రాక్టర్లలో డీజిల్ పోయలేక మరోపక్క శానిటేషన్ పిచికారి చేయక దుర్భరంగా తయారైంది వర్షాకాలం నేపథ్యంలో మొక్కలు గడ్డి ఏపుగా పెరిగి చెత్తంతా జమ పల్లెల్లో దోమలు అవకాశం ఉన్నది గ్రామాల అభివృద్ధికి సరిపడా నిధులను సమకూర్చి పల్లెల్లో ఆరోగ్య వాతావరణం కల్పించేలా పంచాయతీరాజ్ శాఖ చర్యలు తీసుకోవాలని పలువురు కార్యదర్శులు కోరుతున్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తయిన నాటి నుంచి పంచాయతీలకు కష్టాలు మొదలయ్యాయి గ్రామపంచాయతీని కార్మికులతో పాటు సర్పంచులు తమకు రావలసిన పెండింగ్ వేతనాలు బకాయిల కోసం ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. అయినా అవేమీ పట్టించుకోని ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వకుండానే పనులు చేయాలని పంచాయతీరాజ్ శాఖకు ఆదేశాలు జారీ చేస్తుంది. దీంతో కిందిస్థాయిలో ఉన్న కార్యదర్శులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. మరోపక్క ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమస్య జటిలమై. పల్లెల్లో ఏ అభివృద్ధి చేపట్టాలన్న కార్యదర్శులు గ్రామ ఆదాయాన్ని నమ్ముకొని పనులు చేయాలి గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులను నిలిపివేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో సర్పంచ్ కార్యదర్శులు పంచాయతీని నెట్టుకొచ్చేవారు ప్రస్తుతం సర్పంచ్ల పదవీకాలం ముగిసి 8 నెలలు కావస్తుండడంతో మార్చి నెల నుంచి కేంద్రం కూడా నిధులు ఇవ్వడం ఆపేసింది దీంతో ఆదాయమే పంచాయతీలకు ఏకైక దిక్కుగా మారింది ఖర్చులు ఎక్కువ ఆదాయం తక్కువ కావడంతో అభివృద్ధిని గాడిలా పెట్టడం కార్యదర్శులకు సవాల్గా మారింది పంచాయతీల్లో ఏటా వచ్చే ఆదాయం రెండు మూడు నెలలకు కూడా సరిపోవడం లేదని కార్యదర్శులు వాపోతుంటే మాతృశ్యకమే జేబులో నుంచి పెట్టుకోవాలని ఒత్తిడి పెంచడం గమనార్రం- స్వేచ్ఛదనం- పచ్చదనం కు నిధులు నీళ్, సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటికీ నుంచి కార్యదర్శులు గ్రామాభివృద్ధికి తమ జేబులో నుంచి పెట్టు కు వస్తున్నారు సర్పంచులు ఉన్నంతసేపు వారే పెట్టుబడి పెట్టి పల్లెలను ప్రగతి పదాన నడిపించారు. అలా తాము పెట్టిన సొమ్ము లను తిరిగి ఇవ్వలేదని సర్పంచులు పని చేయించుకుంటూ పైసలు ఇస్తా లేరని పంచాయతీ కార్యదర్శులు వివిధ రూపాల్లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇవన్నీ తెలిసిన ప్రభుత్వం మాత్రం ఎలాంటి బడ్జెట్ను విడుదల చేయకుండా కొత్తగా స్వేచ్ఛదనం పచ్చదనం పథకాన్ని తీసుకొచ్చి కార్యదర్శులపై ఒత్తిడిని పెంచింది ఐదు రోజుల కార్యక్రమా రూపొందించి ఒక్క పైసా విడుదల చేయకుండా కార్యదర్శులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నట్లు విమర్శలు వెల్లివేతున్నాయి కార్యదర్శులు సైతం చేసేదేమీ లేక పల్లెల్లో నలుగురిని కలుపుకొని తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని నిర్వహించి ఐదు రోజుల కార్యక్రమంలో ఏరోజుకారోజు మ మ అనిపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ప్రభుత్వం పైసలు ఇవ్వకపోతే పాపం కార్యదర్శులు మాత్రం ఏం చేస్తారని ప్రజలు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు ఇక మాజీ సర్పంచులేమో తమ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుండడంతో తాము అప్పులు తెచ్చిన చోట వడ్డీలు పెరుగుతున్నాయని వాపోతున్నారు... ముందు పెట్టండి తర్వాత వస్తాయి.. 8 నెలల నుంచి చిన్న చిన్న అవసరాలకు కార్యదర్శులు వారి జేబుల్లో నుంచి డబ్బులు పెట్టుకుంటూ ఆర్థికంగా సతికిలబడుతూ వస్తున్నారు తాజాగా ఆగస్టు 5 నుంచి స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం చేపట్టి ఐదు రోజుల్లో ఒక్కొక్క రోజు ఒక కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు కానీ పనులు చేసేందుకు మాత్రం పైసలు లేవు మీరే జేబుల్లో నుంచి పెట్టండి తరువాత మీ అకౌంట్ కు జమ చేస్తామని ఉన్నంత అధికారులు ఆదేశాలిస్తుండటంతో కార్యదర్శుల పరిస్థితి మూలిగే నక్క మీద తాటికాయ చందంగా మారింది స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమానికి ముందు జిల్లా పంచాయతీ అధికారి నిర్వహించిన జూన్ మీటింగులో పలువురు కార్యదర్శులు తమ బాధలను విన్నవించుకున్నప్పటికీ తాను చేసేదేమి లేదని దాటేసినట్లుగా సమాచారం జిల్లా పంచాయతీ అధికారి నుంచే సరైన మద్దతు లేనప్పుడు తమకు దిక్కు ఎవరని కార్యదర్శులు ఆందోళన చెందుతున్నారు...



సూర్యాపేట ఆగస్టు 8 నిజం చెపుతా%శీ% న్యూస్ ఈరోజు హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సోలిపేట మూసి డ్యామ్ లో పని చేస్తున్న కార్మికులను కనీస వేతనాలు అమలు చేసి పని భద్రత కల్పించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని నెల వేతనాలు ఇవ్వాలని కోరుతూ వినిత పత్రం ఇస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి సామా నేమ్మది వెంకటేశ్వర్లు కోరారు

## ఐ.డబ్ల్యూ.ఓ.ఎ - కమిటీ మెంబర్ గా ఎ.రామచంద్ర

శ్రీ సత్య సాయి జిల్లా, హిందూపురం :



"ఇండియన్ ఉమెన్ ఒలంపిక్ అసోసియేషన్" (ఐ.డబ్ల్యూ.ఓ.ఎ) కమిటీ మెంబర్ గా ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీ సత్య సాయి జిల్లా, హిందూపురానికి చెందిన ఎ.రామచంద్ర ను నియమించినట్లు అసోసియేషన్ వారు తెలిపారు అసోసియేషన్ మెంబర్ గా ఎన్నికైన రామచంద్ర మాట్లాడుతూ భవిష్యత్తులో జిల్లా స్థాయి నుండి జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి వరకు బాలికలను ఉత్తమ క్రీడాకారినిలుగా క్రీడారంగంలో తీర్చిదిద్దుతామని , వారు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ అవకాశాన్ని కల్పించిన అసోసియేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ...

## మేము సైతం... రక్తదాన ఉద్యమం



పార్వతీపురం, ఆగస్టు 8( నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా రక్తదాన ఉద్యమం చేపట్టింది. "మేము సైతం" పేరుతో ఉద్యమం చేపడుతోంది. స్థానిక రక్త డిమాండ్‌ను తీర్చడం, దీర్ఘకాలిక రక్త కొరతను పరిష్కరించడం, రక్తదానం యొక్క ప్రాముఖ్యత మరియు ప్రాణాలను రక్షించడంలో దాని ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించడం, జిల్లాలో సాధారణ రక్తదాతల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యంగా చేపట్టారు. అన్ని మండలాల్లో శిబిరాలు నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. జిల్లాలో 50 రోజుల వ్యవధిలో మొదటి దశ పూర్తవుతుంది. వారం రోజుల నుంచి పది రోజుల వ్యవధిలో మండలాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నారు.కార్యక్రమంలో రక్త దాతగా నమోదు చేసుకోవడానికి వెబ్ పోర్టల్ ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో శిబిరంలో కనీసం 50 యూనిట్లు సేకరించాలని జిల్లా యంత్రాంగం ఆలోచిస్తోంది.

ఆగస్టు 9న ప్రారంభోత్సవం

ఆగస్టు 9న పార్వతీపురంలో "మేము సైతం" ప్రారంభం కానుంది. జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరత ఉందని, ప్రత్యేకించి ప్రసవాలు, ప్రమాదాల సమయంలో కొన్ని సమయాల్లో చాలా అసౌకర్యానికి గురవుతున్నామని అన్నారు. రక్తాన్ని సేకరించేందుకు మరియు అన్ని బ్లడ్ గ్రూపుల లభ్యతను చూడడానికి "మేము సైతం" ప్రారంభించామని అన్నారు. మండలంలో రక్తదాన శిబిరాలను సమన్వయం చేసేందుకు మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, జిల్లాకు జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా ఎస్ ఎస్ శోభిక ఉంటారని తెలిపారు.

కార్యక్రమం షెడ్యూల్

జిల్లా కలెక్టర్ కార్యక్రమ షెడ్యూల్‌ను ప్రకటించారు .

2024 ఆగస్టు 9న పార్వతీపురంలో ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం.

లిఆగస్టు 12న గుమ్మలక్ష్మీపురంలో లిఆగస్టు 26న కురుపాంలో

లి సెప్టెంబర్ 5న పాలకొండలోలి15వ తేదీన సీతంపేటలో

లి 28వ తేదీన పాచిపెంటలోలి అక్టోబర్ 2న వీరఘట్టంలో

లి12వ తేదీన జియ్యమ్మవలసలోలి 22వ తేదీన సీతానగరంలో

లి నవంబర్ 2న బలిజిపేటలో లి14వ తేదీన సాలూరులోలి26వ తేదీన భామినిలోలిడిసెంబర్ 1న మక్కువలోలి10వ తేదీన కొమరాడలో లి 24వ తేదీన గరుగుబిల్లిలో..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో 08 ఆగస్టు ( నిజం న్యూస్ ) : గురువారం వనపర్తి పట్టణంలోని నాగవరం శివారు ఉరగుట్ట వద్ద కొత్తగా నిర్మితమైన జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. జిల్లాలో వీధి కుక్కల సంతతిని తగ్గించడానికి రోజుకు కనీసం 10 కుక్కలకు జనన నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని నలుమూలల నుండి వీధి కుక్కలను తీసుకు వచ్చి సురక్షితమైన పద్ధతిలో శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఎనిమల్ వెల్ఫేర్ కేర్ సెంటర్ ఏజెన్సీతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలు, సిబ్బందిని సమకూర్చుకోవాలని మున్సిపల్ కమిషనర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని సూచించారు. శస్త్ర చికిత్స అనంతరం వారం రోజులు అక్కడే వాటి ఆరోగ్య సంరక్షణ చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. శస్త్ర చికిత్సలు ఈ రోజు నుండి ప్రారంభించాలని సూచించారు. డంపింగ్ యార్డులో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ ను వినియోగంలోకి తీసుకురావాలి సెగ్రిగేషన్ షెడ్ ను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసి ప్లాస్టిక్ ను అమ్మేయడంతో పాటు తడి చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ నుండి రోజుకు ఉత్పత్తి అయ్యే చెత్త ఎంత, ఎన్ని క్వింటాళ్ల చెత్తను సేకరిస్తున్నారు అనే పూర్తి వివరాలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా బయో మైనింగ్ ను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పి సీఈవో యాదయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కాలువలను పరిశీలించిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 08 వనపర్తి జిల్లా కేంద్రంలో రాజనగరం, రాజపేట కెనాల్ కాలువలను కార్యకర్తలతో కలిసి బుల్లెట్ పై వెళ్లి పరిశీలించిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్సా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడిగా నాగవరం నరేష్



వనపర్తి బ్యూరో 08 ఆగస్టు (నిజం న్యూస్) : బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో నరేష్ (నాగవరం)కు వనపర్తి బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడిగా నియామక పత్రాన్ని బీజేపి వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రా ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలం , జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి హాజరు కాగా బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల అవుతుంది కాబట్టి పెద్ద ఎత్తున రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కార్యక్రమాలు చేయాలని బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు, వనపర్తి బిజెపిపట్టణ అధ్యక్షులు బచ్చురాము , మాట్లాడుతూ ప్రతి వార్డులో కచ్చితంగా మున్సిపల్ కౌన్సిలర్ గెలవాలని వార్డు సమస్యలు ప్రజల సమస్యలు జిల్లా పార్టీకి తెలపాలని ప్రతి వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే పట్టణ బిజెపి కమిటీ లేదా జిల్లా కమిటీకి తెలపాలని ప్రతి ఒక్కరికి పిలుపునివ్వడం జరిగింది రాబోయే కాలంలో బిజెపి బలోపేతం అవుతుందని ప్రజల్లో రోజు రోజుకు సంక్షేమ పథకాలు వెళ్ళిపోతున్నాయని బిజెపి బలోపేతం అవుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. కొన్ని వందల కుటుంబాలకు పీఎం విశ్వకర్మ దాదాపు రెండు మూడు వేల కుటుంబాలకు మైనారిటీలకు శాంక్షన్ చేయడం జరిగింది వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి రుణ సదుపాయం చేస్తారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ , నవీన్ చారి, అరవింద్, పట్టణ ఉపాధ్యక్షులు పెద్దమారు రాము, విక్రమ్, పట్టణ కార్యదర్శి శివ కుమార్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షులు రవి బీజేపీ నాయకులు అశ్విని పవన్,రవి, రాఘువేందర్ తదితరులకు నాగవరం నరేష్ నాయి బ్రాహ్మణులకు బిజెపి పార్టీ గుర్తించి నాకు పట్టణ ఉపాధ్యక్షుడిగా బాధ్యత ఇచ్చినందుకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా అబాకస్ దినోత్సవ వేడుకలు

**- వేడుకల్లో పాల్గొన్న పాఠశాల కారస్పాండ్ బిడారి సతీష్**




వెల్గటూర్ ఆగస్టు 08(నిజం చేపుతాం వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రపంచ అబాకస్ దినోత్సవం పురస్కరించుకొని గణితం టీచర్ వైస్ ప్రిన్సిపల్ ఏ.జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. శహిదొద్దిన్ మాట్లాడుతూ విద్యార్థులలో ఏకాగ్రత, ఆలోచన పరిధి పెరగడానికి అబాకస్ దోహదపడుతుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ అబాకస్ విద్యార్థులు నేర్చుకోవడం ద్వారా గణిత శాస్త్రంలో గణితాన్ని సులభంగా నేర్చుకొని ఒకటో తరగతి రెండవ తరగతి చదువుతున్న పిల్లలు ఐదో తరగతి పిల్లల గణితాన్ని కూడా చాలా సులభంగా గణితంలో చాలా సులభంగా లెక్కలు చేస్తారు.ముందు చూపుగా మా పాఠశాలలో ఈ సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్, రాజేష్, అంజలి,కార్తీక, సమత, లావణ్య, నవ్య, శిరీష, మంజు భార్గవి, శ్రీలేఖ, మల్లీశ్వరి, సాహితి, మమత, అనుష,స్వప్న, సువర్ణ, వనజ, రజిత విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతిమ హాస్పిటల్ ఫ్రీ హెల్త్ క్యాంపైన్ కార్యక్రమం లో పాల్గోన్న మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,( నిజం న్యూస్ )రామాంతపూర్ డివిజన్ రవీంద్రరెడ్డి నగర్ లో గురువారం ప్రతిమ హాస్పిటల్ వారు ఎర్పాటు చేసిన ఫ్రీ హెల్త్ క్యాంపైన్ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు పాల్గొన్నారు ఉచిత టెస్టులు: బీపీ,జిఆర్బిఎస్, ఈసీజీ,వెయిట్ చెకింగ్,2డి ఈకో టెస్టులు చెసారు,కాలనీ లలో ఉండే నిరుపేదలకు ఎంతో ఉపయోగపడతాయని మాజీ కార్పొరేటర్ తెలిపారు, ఈ కార్యక్రమం లో కృష్ణా రెడ్డి ,మహేందర్ ,సురం శంకర్ , సాగర్,వెంకటాచారి ,సొమయ్య, సతీష్ ,రమేష్ ,ధనుంజయ్,నాగేష్,సోమేశ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

# అధ్వానంగా తయారైన వారాంతపు సంత



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఆగస్టు 8 (నిజం చెపుతాం న్యూస్)బాన్సువాడ పట్టణంలోని గురువారం రోజున వారంతపు సంత వీక్లీ మార్కెట్లో ఎటు చూసినా బురద చెత్తాచెదారంతో మారింది అని బాన్సువాడ బిజెపి నాయకులు గుడుగుట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులను చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా కూరగాయలు కొనుక్కునే వాళ్లకు బురద మయంగా మారిన కూరగాయలు ఇంటికి తీసుకెళ్లకుండా స్వచ్ఛమైన తాజా కూరగాయలు అందించే విధంగా చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరుతున్నారు మున్సిపల్ శాఖకు ఆదాయం తెచ్చే వారంతపు సంత లక్షలు గండిస్తున్న మున్సిపాలిటీ వ్యాపారస్తులకు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వర్షపు నీళ్ళు పడితే వారంతపు సంత నిర్వహించడానికి వ్యాపారస్తులు కూరగాయలన్నీ బురద మారుతున్నాయి వ్యాపారం చేసుకునే వాళ్ళు ఇబ్బందులకు గురవుతున్నారు కూరగాయలు కొనడానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వారంతపు సంత నిర్వహించే దుకాణదారులు స్వచ్ఛమైన తాజా కూరగాయలు కొందామని వచ్చే ప్రజలకు కూరగాయలు బురద మట్టితో కొనాల్సి వస్తుంది మున్సిపల్ శాఖ అధికారులు వారంతపు సంతని పట్టించుకోని ప్రజలకు వ్యాపారం చేసుకునే విధంగా కల్పించాలని కోరుతున్నారు వారంతపు సంతలో సొంత టికెట్ వసూలు చేస్తూ గొర్రెలు మేకలు ఆటోలకు మూడు నుంచి 500 రూపాయలు వసూలు చేస్తున్నారు మున్సిపల్ అధికారులు కూరగాయలు కూరగాయల షాప్ యాజమాన్యాల దగ్గర 100 రూపాయలు 50 రూపాయలు వసూలు చేస్తూ మున్సిపల్ శాఖకు ప్రజలు కోరుతున్నారు

# శ్రావణమాసం సందర్భంగా బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో కుంకుమార్చన,ప్రధాన అర్చకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,( నిజం న్యూస్) ఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఔట్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయమునందు శ్రావణమాసం సందర్భంగా ప్రతి మంగళవారం శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చన జరుగుతుందని, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రావణ మాస అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ, ఆలయ ప్రధాన అర్చకులు సుమన్ శర్మ తెలిపారు,

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ ధనం పచ్చదనం 4వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు,కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీలో జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి నాలా పూడికతీత పనులను పర్యవేక్షించారు, కాలనీవాసులు బస్తీ వాసులు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పర్యావరణాన్ని కచ్చితంగా కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు,నాలాలల్లో వ్యర్థ పదార్థాలు వేయొద్దని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ప్రతి వర్షపు నీరు కాలువల ద్వారా చెరువులకు చేరే విధంగా అధికారులన్నీ ఏర్పాటు చేయాలని కొనియాడారు,కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కొకొండ జగన్ , ముద్దాం శ్రీనివాస్ యాదవ్, బాలు గౌడ్ ,బంటి గౌడ్, జిహెచ్ఎంసి శానిటేషన్ డిఈ చందన, సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి ఇంజనీరింగ్ విభాగం డిఈ నిఖిల్ రెడ్డి, ఏ ఈ రాజ్ కుమార్ , సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా,నందగోపాల్ ,ప్రకాష్ శివ ,రవీందర్ రెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారులి

# మేడ్చల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను దేశ అత్యున్నత సభ దృష్టికి తీసుకెళ్లిన మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ కు ధన్యవాదాలు

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,నిజం న్యూస్)మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం నేషనల్ హైవే 163 పై జోడిమెట్ల,నారపల్లి కొర్రెముల జంక్షన్ల వద్ద పెద్ద ఎత్తున కళాశాలలు,ఉద్యోగాల కొరకు రాకపోకలు సాగిస్తున్న విద్యార్థులు,ఉద్యోగుల్లో దాదాపు 60 మందికి పైగా ప్రమాదాల బారిన పడిన అంశం, ఆ మూడు ప్రాంతాల్లో తక్షణం నిర్మించాల్సిన ఫ్లై ఓవర్ల నిర్మాణం యొక్క ఆవశ్యకతను గత నెల 27 వ తేదీన ఢిల్లీలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ కు రాతపూర్వకంగా తెలియజేసిన ఘట్కేసర్ మాజీ ఎంపిపి మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఈ అంశంపై ఇప్పటికే కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి లేఖ రాయడంతో పాటు నేడు పార్లమెంటు ప్రశ్నోత్తరాల సందర్భంగా పార్లమెంటులో ఈ అంశంపై ప్రస్తావించిన ఎంపి ఈటెల రాజేందర్ కి ధన్యవాదాలు తెలియజేసిన సుదర్శన్ రెడ్డి, నమ్మించడం మోసగించడం వంటివి మాత్రమే పరిపాటిగా మారిన నేటి రాజకీయాల్లో ఎన్నుకున్న ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వ్యక్తులు బహు అరుదుగా ఉంటారు అని అటువంటి వారికే అత్యున్నత బాధ్యతలు అప్పగిస్తే ప్రజలకు నిజమైన న్యాయం దక్కుతుంది అని సుదర్శన్ రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు.

# ఘనంగా రాంపూర్ గ్రామంలో నీటిశుద్ధి కేంద్రం ప్రారంభోత్సవం



కల్వకుర్తి తలకొండపల్లి రాంపూర్ గ్రామం ఆగస్ట్ 08 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలం పరిధిలోని రాంపూర్ గ్రామంలో మహమ్మద్ హబీభోద్దిన్ జ్ఞాపకార్థంతో వారి జయంతి ని పురస్కరించుకొని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల సౌకర్యార్థం ప్రజా ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన లౌ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ బాయ్ పటేల్,సింగిల్ విండో డైరెక్టర్ ఎండి నయీముద్దీన్.ఈ కార్యక్రమంలో విశాఖ ఇండస్ట్రీ టీమ్ మెంబర్స్ గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు మీడియా మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముఖ్య మంత్రి సహాయ నిది చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 08(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన గోవింద్ నర్సింలు తండ్రి కిష్టయ్య గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 36,000 వేల రూపాయల చెక్కును తుర్కపల్లి గ్రామానికి వెళ్లి చెక్కును అందజేసిన లి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డిలి వారితోపాటు బిబి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, ఆత్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ చైర్మన్ లు విట్టల్ గౌడ్,,బావుగి ప్రభు గ్రామ పార్టీ అధ్యక్షులు భూమయ్య, యువత అధ్యక్షులు గోవింద్ తుకారం, యువ నాయకులు చింటూ నరేష్, గ్రామ తాజా మాజీ వర్డ్ సభ్యులు హన్మ గౌడ్, ఎల్లా గౌడ్,సాయి రెడ్డి,నాయకులు అవసాలి ప్రభు, రాములు, శ్రీనివాస్, పండరి, తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛతనం పచ్చదనంలో పాల్గొనాలి



కామారెడ్డి జిల్లా/ నిజాంసాగర్ / నిజం చెబుతాం ఆగస్టు 8 కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన స్వచ్ఛ దనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రెడ్డి అన్నారు. గురువారం నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేసే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. గ్రామమంతా స్వచ్ఛదనం పచ్చదనం కల్పించాలన్న సదుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ జ్యోతి, ఏఎన్ఎం పుష్పలత, ప్రాథమిక కోన్నత పాఠశాల ఉపాధ్యాయులు దేవ్ సింగ్, వివో ఏ కృష్ణవేణి, ఆశ వర్కర్ మంజుల, మహిళా సంఘాల అధ్యక్షురాలు నాగమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారం, నారాయణ, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుని జన్మదినం సందర్భంగా అనాధాశ్రమం లో అన్నదానం



కామారెడ్డి జిల్లా బాన్సువాడ , నియోజకవర్గం ఆగస్టు 8 (నిజం చెపుతాం న్యూస్)జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ జన్మదినం సందర్భంగా పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి గారి ఆధ్వర్యంలో మోస్రా మండలం చింతకుంట ఉచిత అనాథ వృద్ధాశ్రమములో అన్నదానము మరియు పండ్లపంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.డాక్టర్ రాజారెడ్డి, కొత్మీర్ కర్ లక్ష్మణ్ గార్లు మాట్లాడుతూ తెలంగాణ కొరకు పార్లమెంట్ లో కొట్లాడి ఒప్పించిన నాయకుడు సురేష్ షెట్కార్ అని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉన్నత పదవులు చేపట్టాలని ఆభగవంతున్ని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో మోస్రా,వర్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోత్మీర్కర్ లక్ష్మణ్,సురేష్ బాబా డీసీసీ డెలిగేట్ ప్రవీణ్ గౌడ్,సీనియర్ నాయకులు హరి నారాయణ,కిషన్ రెడ్డి, నేమాని వీర్రాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్,శివ కుమార్,భారీ,గజ్జెల సాయిలు,వంగ సయగౌడ్,గంగాధర్,చింటూ,మోహన్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో ఇంటింటికి ఫివర్ సర్వే ఆరోగ్య శిభిరం




ఏటూరునాగారం(తుపాకులగూడెం) ఆగస్ట్8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కన్నాయిగూడెం మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తుపాకులగూడెంగ్రామపంచాయతీ పరిధిలోని గుట్టల గంగారం గుత్తి కోయ హ్యాబిటిషన్లో భాగంగా ఇంటింటికి ఫీవర్ సర్వే, వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. జ్వరంతో బాధపడుతున్న వారి రక్త నమూనాలు స్వీకరించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, పరీక్షలు చేసి వారికి తగు సూచనలను మరియు మందులను ఇవ్వడం జరిగింది. అలాగే ప్రజలకు విష జ్వరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పరిశుభ్రత విధానాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలోనే భాగంగా తుపాకులగూడెం హాస్టల్లో మెడికల్ క్యాంపు నిర్వహించి ఫీవర్ సర్వే చేయడం చేశారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు ఇవ్వడం అందించి హ్యాండ్ వాష్ టెక్నిక్స్ పరిసరాల పరిశుభ్రత విష జరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభినవ్, ఎం సి హెచ్ అండ్ఎపిడమిక్టింకన్నాయిగూడెం, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏఎన్ఎం సబిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## శభాష్ ఏటూరునాగారం పోలీస్... రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ ప్రధాన రహదారిపై,గుంతలు పూడ్చిన ఏటూరు నాగారం పోలీసులు

ఏటూరు నాగారం ఆగస్ట్8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరు నాగారం 163 వ జాతీయ ప్రధాన రహదారి చిన్న బోయినపల్లి తాడ్వాయి మార్గం మధ్యలో రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది.రోడ్డుపై గుంతలలో వర్షపు నీరు నిలవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్నగురువారం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఏటూరు నాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ఆదేశాల మేరకు, సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల ప్రకారం గత రెండు రోజుల క్రితం చిన్న బోయినపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశంలోఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు అజాగ్రత్తగా వాహనాలు డ్రైవింగ్ చేస్తూ. మద్యం సేవించి అతివేగంగా ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ. రోడ్లపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలలో వర్షం నీరు నిలిచి ముందస్తుగా గుంతలను డ్రైవర్లు గమనించకుండా ప్రయాణించడంతో. రోడ్డు ప్రమాదాలుజరుగుతున్నాయని, ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి ప్రజలు కూడా ఇప్పుడు మరింత అజాగ్రత్తగా మారారు. చాలామంది ట్రాఫిక్ రూల్స్ పాటించడం లేదు. అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపైచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు భౌతిక నష్టంతోపాటు ప్రాణ నష్టం కూడా కలుగుతుంది. మీరు ఏ రకమైన రవాణా వ్యవస్థకు చెందిన వారైనా, ప్రజలు రోడ్డుపై వెళ్లేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలినీ. అన్నారు .డ్రైవర్ లు మద్యం మత్తులో ఉన్నట్లు ఐతే డ్రైవర్ ల ను అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారంచర్యలుతీసుకుంటామని తెలిపారు.జీవితాలు ఎంత విలువైనవో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు చూసి, అర్థం చేసుకోవాలి అన్నారు. మనమందరం రోడ్డు మీద, కాలినడకన లేదా



పట్టింపులేనికారులోఉన్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణమరణాల రేటు తగ్గాలంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి, రోడ్డు ప్రమాదాల్లో ఏటా వేలాది మందిప్రాణాలుకోల్పోతున్నారు.పిల్లలకు ట్రాఫిక్ నిబంధనల గురించి చిన్నప్పటి నుంచే నేర్పించాలి. జీవితం యొక్క విలువను మరియు దానిని ఎలా కాపాడుకోవాలో వారికి నేర్పించాలిఅన్నారు.అంతేగాక,



ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వ్యక్తుల కోసం ప్రభుత్వం మరింత కఠినమైన చట్టాలను ఆమోదించాలి. లింగంతో సంబంధం లేకుండా ఈ చట్టాలను ఉల్లంఘించినట్లు తేలినప్పుడు అట్టి వ్యక్తులకు భారీగా జరిమానా విధించి లేదా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అదేవిధంగా, డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్‌లను ఉపయోగించకుండా తల్లిదండ్రులు చిన్నవారికి ఆదర్శంగా ఉండాలి. అలాగే ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు హెల్మెట్‌లు, సీటు బెల్టులుతప్పనిసరిగాధరించాలి.హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకపోవడం, అతివేగంగా నడపడం వల్లే ప్రమాదాలులిహెల్మెట్,సీటుబెల్టరించకపోవడం, అతివేగంగా నడపడం వల్లే ప్రమాదాలుజరుగుతున్నాయనిఅన్నారు.వాహనదారులు, పాదచారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వాహనాల సంఖ్యతో పాటు పెరుగుతున్న జనాభా కారణంగా ప్రాణనష్టం జరుగుతోంది అన్నారు.

## చనిపోయిన కుటుంబం కు 1,07800/- రూపాయలు అందించిన పోస్టల్ డిపార్ట్మెంట్

### - ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి:- ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్.



ఏటూరునాగారం ఆగస్ట్ 8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం మండలం ఐలాపూర్ గ్రామం కు చెందిన పీరీల సమయ్య పోస్ట్ ఆఫీస్ లో రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ లక్ష రూపాయల పాలసి, సంవత్సరం కు 4000 రూపాయలు చొప్పున కట్టుకున్నారు. కట్టిన కొద్ది రోజులోనే పాము కాటుతో సమ్మయ్య మరణించటం జరిగింది. తాను కట్టుకున్న పాలసీని క్లెయిమ్ చేయగా అతనికి 1,07800/- రూపాయలు వచ్చినవి. అట్టి రూపాయలను నామినగా ఉన్న సమ్మయ్య భార్య శ్యామల కు ఈ రోజు ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్ ఆదేశానుసారంఏటూరునాగారం సబ్ పోస్ట్ మాస్టర్ కౌశిక్ గారు ఏటూరునాగారం పోస్ట్ ఆఫీస్ లో అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో సబ్ పోస్ట్ మాస్టర్ కౌశిక్, మెయిల్ ఓవర్సిల్ చంద్రకాంత్, గోపి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు బాబు, కొట్టె పాపారావ్, సయ్యద్ వహీద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం, అవగాహన కార్యక్రమం

### - పాల్గొన్నమున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,( నిజం న్యూస్). మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డులో ఎంపీ యూపీఎస్ మోడల్ స్కూల్లో నిర్వహించిన డెంగ్యూ సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ జ్వరం వ్యాప్తి కాకుండా జాగ్రత్తలు పాటించాలని డెంగ్యూ దోమ పగటిపూట కుడుతుందని దోమలు వృద్ధి చెందకుండా నిల్వ ఉండే నీటి తొట్టెలు, కుండలు, పాత కూలర్లు, ప్లాస్టిక్ డబ్బులలో ఉండే నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసి విజయ , వార్డు ఆఫీసర్ కృష్ణయ్య , జగన్ , మెప్మా సీఎల్ ఆర్పీ ఉమ, ఆర్పీ రాజమని, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆశా కార్యకర్తలు రమ, ఉపేంద్ర, రాధాకృష్ణ ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు సుల్తానా, శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ని సన్మానించిన బాల్య తండా వాసులు



కురవి,నిజంచెపుతాం,ఆగస్ట్, 08:కురవి మండలంలోని బాల్య తండా నూతన గ్రామపంచాయతీ అయిన సందర్భంగా నూతన గ్రామపంచాయతీకి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ని గురువారం ఉగ్గంపల్లి లో బాల్య తండా వాసులు శాలువాతో సన్మానించి మా కోరికను నెరవేర్చిన రెడ్యానాయక్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి,కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు,తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోతు రవినాయక్,నేరడ గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు,నేరడ మాజీ సర్పంచ్ జాటోతు కొండయ్య నాయక్,బిఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల సందీప్,బిఆర్ఎస్ యూత్ నాయకులు బాణోత్ రాందాస్ నాయక్,భూక్య వెంకట్,భూక్య చంద్రశేఖర్,ధారవత్ శేఖర్,బిఆర్ఎస్ నాయకులు కూన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సెలింగ్ జరిగిన స్థానంలో కొనసాగుతున్న వార్డెన్ లను సస్పెండ్ చేయాలి

**- అధికారులు అండ దండలతో డిప్టేషన్ ల పై కొనసాగుతున్న వార్డెన్లను, వారికి సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి.**

**- బదిలీ అయిన వార్డెన్లు తక్షణమే వారి స్థానానికి పంపించాలి.**

**- అవినీతి గడ్డగా మారిన మానుకోట గిరిజన శాఖ - పట్టించుకునే నాధుడే లేడా?.**

**- గుగులోతు శివశర్మ నాయక్, లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8, (నిజం న్యూస్)మహబూబాబాద్ గిరిజన శాఖలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుందని, అవినీతికి అడ్డాగా మానుకోట గిరిజన శాఖ అయిపోయిందని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్ అన్నారు.వార్డెన్ లో బదిలీ ప్రక్రియలో భాగంగా కౌన్సిలింగ్లో నిర్వహించిన సంగతి తెలిసిందే, కానీ కౌన్సిలింగ్లు నిర్వహించిన వారికి కేటాయించిన హాస్టళ్లకు వెళ్లకుండా అదే హాస్టల్లో కొనసాగుతూ యధాచగా దందా చేస్తున్నారని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు సరైన భోజనం, మెనూ పాటించకుండా గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్న గిరిజన శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని తెలిపారు. వార్డెన్లకు సహకరిస్తున్న అధికారులను గుర్తించి తక్షణమే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని శివవర్మ నాయక్ డిమాండ్ చేశారు.తక్షణమే కౌన్సిలింగ్ లో వార్డెన్ లకు కేటాయించిన హాస్టళ్లకు పంపించాలని, లేకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్ నాయక్,బానోతు హరిలాల్ నాయక్,తరుణ్, బబ్బులు,వినయ్ పాల్గొన్నారు.న్న వార్డెన్ లను సస్పెండ్ చేయాలి

## కొమురంభీమ్ నగర్ లో వైద్య శిభిరం

### - డాక్టర్ సూచరిత

ఏటూరునాగారం ఆగస్ట్ 8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వానాకాలం వచ్చిందంటే జ్వరాలు ఎక్కువగా వస్తాయి,దోమల పెరుగుదల వలన మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్ లాంటి భయంకరమైన జ్వరాలు వ్యాపిస్తున్నాయని జాగ్రత్త ఉండాలని సూచిస్తూ ముందస్తు జాగ్రత్తగా డాక్టర్ సూచరిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి తగు మందులు అందించారు.అనంతరం 24 ఇళ్లల్లో ఇంటింటికి ఫివర్ సర్వే చేయగా జ్వర లక్షణాలు ఉన్న వారి రక్త నమూనాలను గుర్తించారు,కావాల్సిన మందులు అందించారు.అలాగే దోమల నివారణ, పరి శుభ్రంగా ఉండే విధానాలను సూచించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ ని సందర్శించి గర్భిణీ స్త్రీలు,బాలింతలకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ సులోచన, ఆశ వెంకటలక్ష్మి ఉన్నారు.

## ఆగస్టు 18 న ఛలో మానుకోట

### - సేవాలాల్ సేన మానుకోట జిల్లా సదస్సు కర పత్ర ఆవిష్కరణ.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,( నిజం న్యూస్)గురువారం మానుకోట జిల్లా కేంద్రం లోని న్యూ కూరగాయల మార్కెట్ నందు సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ గుగులోత్ నందు లాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ ,ఆగస్టు 18 న ఉదయం 10 గంటలకు పేరాల లక్ష్మి కట్టయ ఫంక్షన్ హాల్ నందు జరిగే సేవా లాల్ సేన జిల్లా సదస్సు కు ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్విచ్చేస్తున్నారు. నూతన జిల్లా కమిటీ ఎన్నిక కలదు.కావున సేవా లాల్ సేన జిల్లా,మండల,అనుబంధ సంఘాల నాయకులు,గిరిజన మేధావులు,ఉద్యోగులు,విద్యార్థులు,అందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాదవత్ రాంబాయి నాయక్, మాలొత్ సురేష్ నాయక్, జర్పుల బాలు నాయక్, బాణోత్ నరేందర్ నాయక్,భూక్యా స్రవంతి మోహన్ నాయక్,పూజ బాయి, బోడ సుమన్ నాయక్, ధరవత్ శ్రీను నాయక్,భూక్యా సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ తీర్పు మాదిగల విజయం కాదు, మనువాదుల విజయం

### - పిల్లి సుధాకర్,రాష్ట్ర అధ్యక్షులు జాతీయ మాలమహానాడు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,( నిజం న్యూస్).ఢిల్లీ తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం ముందు మాలమహానాడు అర్ధనగ్న ప్రదర్శనమాదిగలను పావుగా వాడుతున్న బిజేపి.ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పుఅంబేద్కర్ వాదులపై దాడి జాతీయ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పెల్లి సుధాకర్ అన్నారు.బీజేపీ విభజించు పాలించు సూత్రాలకు అనుగుణంగా తీర్పు ఉన్నదని.ఒక్క దెబ్బకు రెండు అన్నట్లు మాల మాదిగలపై దెబ్బ.క్రిమిలేయర్ ముసుగులో రిజర్వేషన్ల ఎత్తివేతకు కుట్ర జరుగుతుందని సుధాకర్ విమర్శించారు.మాలలు ఐక్యం కాకపోతే జాతి అంతరించిపోతుంది.రాజకీయ, న్యాయ పోరాటాలకు మాలలు సిద్ధంగా ఉండాలి- భైరి రమేష్ జాతీయ ప్రధాన కార్యదర్శి అన్నారు.వర్గీకరణ ఆర్డినెన్స్ రాష్ట్రాలు తీసుకొస్తే మాలలఆగ్రహంతప్పదు-ఆంధ్రా మాలమహానాడు అధ్యక్షులు సిద్దాంతుల కొండబాబు అన్నారు.సుప్రీం కొలిజియంలో రిజర్వేషన్లు తీసుకురావాలి అన్నారు, -జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు.ఈకార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు ఎ. చంద్రశేఖర్, చిప్పల నర్సింగరావు, అసాది పురుషోత్తం,బ్యాగరి వెంకటస్వామి,వెన్న రాజు,నాయకోటి రవికాంత్, చిట్టిమళ్ళ సమ్మయ్య, జెల్ల ప్రభాకర్, నీరటి రాములు, బుట్టి సత్యనారాయణ, సామల అశోక్, జానయ్య, నాలిక సత్యం, రమణమూర్తి, సాంబయ్య,కల్లూరి సంజీవ,%జూ% గజెల్లి లక్ష్మణ్, కందుల ఉపేందర్, గాజుల భాస్కర్, బూడిద నాగరాజు, దావ రవి, బొల్లం రాంకుమార్, అంకేశ్వరపు రామచందర్, గుండమళ్ళ తిరుపతి, కాడె శంకర్, ఉదయ్, కుమార స్వామి, శ్రీనివాస్,గద్ద సాయి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్టాండ్ లో నాటు నాటుతూ నిరసన వ్యక్తం

### - బస్టాండ్ సమస్యను పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

### - ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు.




కురవి,నిజంచెపుతాం, ఆగస్టు, 08:ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ లో నాటు నాటుతూ..నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. కురవి మండల కేంద్రంలోని నూతన బస్టాండు మొదలై నాలుగు నెలలు గడుస్తున్నా ఆ బస్టాండ్ కి సిసి రోడ్డు లేక విద్యార్థులు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అదేవిధంగా గుడి సెంటర్లో బస్సులు ఆగడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నది.,మరియు ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి., బస్టాండ్లో కనీస మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు,లైట్స్,వాటర్ సౌకర్యం లేక విద్యార్థులు,సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.బస్టాండ్ సమస్య గురించి సంబంధిత అధికారులకు అనేక సార్లు రిప్రెసెంట్ లెటర్ ల ద్వారా వివరించిన కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహాస్తున్నారు..కావున స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ స్పందించి.ఎమ్మెల్యే నిధుల ద్వారా బస్టాండ్ లో సిసి రోడ్లను,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.కురవి మండల కేంద్రంలోని బస్టాండ్ సమస్యను పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్,నిమశెట్టి మురళి నాయకులు మున్నా,మహేష్,ఉజ్వల్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులకై పోరాడుదాం

**- పోడు వ్యవసాయ భూములకు రైతు భరోసా పథకం వర్తింపజేయాలి.**

**- ఆదివాసిలపై అక్రమంగా పెట్టినకేసులనుఎత్తివేయాలి.**

**- సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ**




మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8,( నిజం న్యూస్).ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గురువారం రోజున మహబూబాబాద్ జిల్లా బస్టాండ్ సెంటర్లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ.ఆరెల్లి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ.అడవుల నుండి ఆదివాసులను పాలకులు తరలించాలనే ప్రయత్నాలను తిప్పి కొట్టాలని ఆదివాసి సంపద అంబానీ ఆదాని బడ సామ్రాజ వాదులకు కొల్లగొట్టి పెట్టడాన్ని వ్యతిరేకించాలని పోరాడాలని ఆదివాసి హక్కుల కోసం ఉద్యమించాలని జల్ జంగిల్ జమీన్ హక్కులకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదర్, ధోతోజు ఉపేందర్, షర్ఫుద్దీన్, ఎస్ కే బాబన్న, పిడిఎస్యు నాయకులు బానోత్ దేవేందర్, సుధాకర్, వెంకన్న, కేశ లింగయ్య, కొలిపాక ఐలయ్య, కేశ సరిత, జ్యోతి, కేశ పాపక్క, అరుణోదయ పాపన్న, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు చర్యలు

**- క్యాంపులు ఏర్పాటు చేసి మందులు సరఫరా చేస్తున్న డాక్టర్ రవి**




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 08 నిజం న్యూస్ మరిపెడ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపాలిటీ మాకుల తండా లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.మాకుల తండా లో డెంగీ కేసులు నమోదు అయినా చోట ఇంటెన్సివ్ క్లీనింగ్ మరియు యాంటీ లార్వా మరియు ఫాగ్గింగ్ కార్యకలాపాలు చెప్పట్టడం జరిగింది.అదేవిదంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న అన్ని గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ, స్వయం సహాయక సంఘాలు, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తో కలిసి ఫీవర్ సర్వే చేయడం జరిగింది. అదేవిదంగా మానవులపై దాడి లక్షణ%శీ% ఉన్న కుక్కలను గుర్తించి పశు సంవర్ధక శాఖ కు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, చార్యులు, ఏ ఎన్ ఎం ఎస్ సరళ, శ్రీదేవి, అంగన్వాడీ టీచర్, మున్సిపాలిటీ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



రామగుండం ఆగస్టు 8, నిజం న్యూస్. ఏడుగురు అరెస్ట్, పరారిలో మరో ఏడుగురు రూపాయలు 18620/-(పద్దెనిమిది వేల ఆరు వందల ఇరవై రూపాయల) నగదు,5 సెల్ ఫోన్లు , పేక ముక్కలు స్వాధీనం రామగుండం కమిషనరేట్ మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపాన్ పల్లి పరిసర అటవీ ప్రాంతంలోని చెట్లపొదల్లో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,ఎస్ఐలు ఉపేందర్,లచ్చన్న మరియు సిబ్బందితో పేకాట స్థావరం పైన రైడ్ చేసి 18,620 రూపాయల నగదు, ఐదు మొబైల్లు,పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**పట్టుబడిన నిందితుల వివరాలు...**

1) కుమ్మరి శ్రీనివాస్, తండ్రి పేరు, మల్లన్న. వయస్సు: 27 సంవత్సరాలు.కులం: మునూరు కాపు, ఓ సీ సీ: వ్యవసాయం,అధి ముస్తాపూర్ గ్రామం - మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా 2) అసంపల్లి అనిల్, తండ్రి పేరు, మారయ్య, వయస్సు: 31 సంవత్సరాలు. కులం: మాదిగ, ఓ సీ సీ: వ్యవసాయం ఆర్/ఓ కోటపల్లి మండలం దేవులవాడ గ్రామం (ఆర్గనైజర్) 3) వేముల బాపు, తండ్రి పేరు, నానయ్య, వయస్సు: 60 సంవత్సరాలు, కులం: గౌడ్లు, ఓ సీ సీ: వ్యవసాయం,అధి ముస్తాపూర్ గ్రామం - మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా 4) గుర్రం సమ్మయ్య స/ఓ లస్మయ్య, వయస్సు : 55 సంవత్సరాలు, కులం : మున్నూరు కాపు, ఓ సీ సీ: వ్యవసాయం, ఆర్/ఓ యెల్మపల్లి గ్రామం కోటపల్లి మండలం 5) ఆసంపల్లి శ్రీకాంత్, తండ్రి పేరు, సదువలయ్య, వయస్సు : 25 సంవత్సరాలు, కులం : మాదిగ, ఓ సీ సీ: కూలీ ఆర్/ఓ బబ్బేరి చిలక గ్రామం కోటపల్లి మండలం 6)కొండగొర్ల పవన్ స/ఓ సామాబాయి వయస్సు : 24 సం.లు, కులం : నేతకాని, ఓ సీ సీ: వ్యవసాయం ఆర్/ఓ లింగనపేట్ గ్రామం కోటపల్లి 7) బోరగల్ల నాగేష్ స/ఓ సమ్మయ్య, వయస్సు :18 సంవత్సరాలు, కులం : మాదిగ, ఓ సీ సీ: కూల్లీ, కోటపల్లి మండలం లింగనపేట్ గ్రామం.

**పరారీలో ఉన్న వారి వివరాలు...**

1)బొడిగ రవి, తండ్రి పేరు, సమ్మయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, కులం: గౌడ్లు, ఓ సీ సీ: వ్యవసాయం ఆర్/ఓ అధి ముస్తాపూర్ గ్రామం - మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా 2)దురగం నాగరాజు స/ఓ శంకర్, వయస్సు :27 సంవత్సరాలు, కులం : నేతకాని, ఓ సీ సీ: వ్యవసాయం, కోటపల్లి మండలం దేవులవాడ గ్రామం. 3)ముస్పట్ల నాగరాజు కులం: మునూరు కాపు, ఓ సీ సీ: వ్యవసాయ ఆర్/ఓ దేవులపల్లి గ్రామం కోటపల్లి మండలం 4) సిరివంచకు చెందిన పొట్టల శ్రీశైలం ఆర్/ఓ లంబాడిపల్లి 5) చిట్యాల జంపయ్య వయస్సు: 35 సంవత్సరాలు, కులం : మాదిగ, ఓ సీ సీ: కూలీ, కోటపల్లి మండలం బబ్బేరి చిలక గ్రామం. 6) పెండ్యాల సంతోష్ వయస్సు: 35 సంవత్సరాలు, ఓ సీ సీ: ఆటో డ్రైవర్, పెద్దపల్లి జిల్లా, కాళేశ్వరం. 7) కోటపల్లి మండలం దొబ్బల అజయ్ ఆర్/ఓ లక్ష్మీపూర్ గ్రామం (ఆర్గనైజర్) పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం కోటపల్లీ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ,కి అప్పగించడం జరిగింది.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం






రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 8, (నిజం చెపుతాం) స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్లలోని 13వ వార్డులో కౌన్సిలర్ శైలు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ యూనియన్ స్కూల్లో మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు వ్యాపించ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విధార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం13వ వార్డులో మెడికల్ సర్వే నిర్వహించి వారి యోగ క్షేమాలు, హెల్త్ క్యాంపు డోర్టుడోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరస్పాండెంట్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ సిరిగిరి రాము, ఆర్పి, ఆడెపు భాగ్య, ఆశా వర్కర్లు లక్ష్మి, వర్ష, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం

**- బహు భేషుగ్గా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రభుత్వ అధికారులు.**




కురవి,నిజంచెపుతాం,ఆగష్టు 8 ప్రభుత్వం ప్రశిష్ఠాతకంగా తలపెట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం(ఐదు రోజులలో) భాగంగా కురవి మేజర్ గ్రామపంచాయతీలోని మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహ స్వామి,విలేజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కురవి గ్రామపంచాయతీలోని బురదగా మారిన రహదారులన్నీ మట్టితో సదును చేయించడం జరిగింది.ముఖ్యంగా సంత ఆవరణలోనే మెయిన్ గేట్ దగ్గర వున్న రహదారి వర్షంతో గుంతలు పడి బురదతో తలపిస్తున్న రోడ్డును సంత వ్యాపారులకు రహదారి లేక ఇబ్బందిగా ఉన్న గుంతను చూసి వాటిని కంకర చిప్స్ తో చదును చేసి హౌరా అనిపించుకున్నారు.ప్రభుత్వ అధికారులకు కురవి మండల గ్రామ ప్రజలు అభినందనల వెల్లువ కురిపించారు.ఈ బాధ్యత ఐతమైన ప్రభుత్వ కార్యకలాపాలన పనిచేస్తున్న అధికారులు తమ బాధ్యతను గుర్తు చేసుకుని ప్రజల యొక్క మన్ననలు పొందుతున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి ఒక్క ఇంటిలో మురికి నీరు,నీరు నిల్వ ఉన్న డ్రమ్ములు,హౌస్ లు లను దోమలు ఎక్కువగా ఉండే ఏరియాలను ప్రతిఘటించి వాటిని నివారించడం జరుగుతుందని చెప్పారు.ప్రతి ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వర్తించడం జరుగుతుందని,దాని ద్వారా దోమల నియంత్రించడం సులువు అవుతుందన్నారు.గ్రామాలో అంతర్గత పరిశుభ్రత ద్వారా సీజనల్ వ్యాధులు అరికట్ట వచ్చాని అన్నారు.దోమలు అధికంగా నివసించే నీటి నిలువలు ఉండే ప్రదేశాలను శుభ్రం చేస్తున్నామని తెపారు.అలాగే ప్లాస్టిక్ డ్రమ్స్,టైర్లు, చిన్నచిన్న నీటి గుంతలు లేకుండా జాగ్రత్త తీసుకుంటూ వాటిని పూడ్చడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీల్ కుమార్ రెడ్డి,ఎంపీడీవో వీరబాబు,ఎండి గౌస్,ఏఈ పిఆర్,ధర్మంసోత్ శ్రీనివాస్,డి.ఇ,పిఆర్ వి.జుంకిలాల్,ఈఇ పి.విద్యాసాగర్,పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి,అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి




మహదేవపూర్(భూపాలపల్లి) ఆగస్టు 08 (నిజం చెపుతాం) గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం ఒక్కరోజు సమ్మెలో భాగంగా గురువారం రోజున మహదేవపూర్ మండలంలోని మహాదేవపూర్, సూరారం, బెంగుళూరు, బొమ్మపూర్, అంబటిపల్లి, అన్నారం, కుదురుపల్లి, కాలేశ్వరం, మెట్టుపల్లి, అన్ని గ్రామ పంచాయతీలలో, గ్రామపంచాయతీ సిబ్బంది అయినటువంటి కారోబార్లు, సపాయిలు, డ్రైవర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్స్, మొదలగు సిబ్బంది, ఒక్కరోజు సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా గ్రామపంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె చేయడం జరిగింది. అయినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బందికి ఎలాంటి హామీలు అమలు కాలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నెలలు గడుస్తున్నా గ్రామపంచాయతీ సిబ్బంది కి ఇచ్చిన హామీలు విస్మరించడంతో, ఒక్కరోజు సమ్మెకు దిగినట్లు గ్రామపంచాయతీ కార్మిక సంఘ నాయకులు తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లు -పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలి. -మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి. -కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి.ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి తాము ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేని పక్షంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం తరపున నిరవధిక సమ్మె చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు ఠాకూర్ కేసర్ సింగ్, మండల గౌరవ అధ్యక్షులు వంగల రాజమౌళి, నారం సతీష్, రవీందర్, సాయిలు, జాడి నరసింహులు, తాడబోయిన మల్లేష్, మరియు సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యుడు జిముడ రాజబాబు, మరియు ఆయా గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఉపకరణాలు సహాయ పరికరాల ఎంపిక శిబిరం లో పాల్గొన్న ప్రభుత్వ విప్





చందుర్తి ఆగస్టు 8(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాలు సహాయ పరికరాలు ఎంపిక శిబిరం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్.. అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు..

**ఆది శ్రీనివాస్ కామెంట్స్...**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ చేయుటకు గత మూడు రోజులుగా ఎంపిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది... జిల్లా పరిధిలో శనివారం వరకు వివిధ వేదికలలో క్యాంపులు కొనసాగుతాయి.. అర్హులైన వారు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి.. అర్హులైన వారికి బ్యాటరీ ఆపరేటడ్ ట్రై సైకిళ్లు,చేతి కర్రలు, చంక కర్రలు వీల్ చైర్లు, మూడు చక్రాల సైకిల్లు,రోలెటర్స్, వినికిడి యంత్రాలు దివ్యాంగులకు స్మార్ట్ ఫోన్లు ఇలా అనేక రకాలుగా వారికి పంపిణీ చేయడం జరుగుతుంది.. దివ్యాంగులకు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు పూర్తి సబ్సిడీతో 50 వేల నుంచి 1 లక్ష వరకు సహాయం చేయడం జరుగుతుంది.. ఈ క్యాంపులు మూడు నెలలు క్రితం రావాలి ఎన్నికల కోడ్ వల్ల కొంత ఆలస్యమైంది.. ఈ జిల్లాలో దివ్యాంగులకు సంబంధించిన 9వేల పైచిలుకు పెన్షన్లు వస్తున్నాయి.. 1,19 వేల పై చిలుకు మందికి వివిధ రకాల పెన్షన్లు వస్తున్నాయి... ఇంకా కొంతమంది దివ్యాంగులకు పెన్షన్లు రావాల్సి ఉంది త్వరలోనే ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకుంటాం.. ఈ నెల లో సిరిసిల్ల లో 8 న కంటిచూపుకు,21 న వినికిడికి,23 న అర్థో,28 న మానసిక వికలాంగులకు సదరం క్యాంపులో నిర్వహించబడును.. గతంలో సదరం క్యాంపు మీ సేవలో దరఖాస్తు చేసుకోవడానికి నెలకు ఒకసారి అవకాశం ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సదరన్ సైట్ మీ సేవలో ఎప్పుడు ఓపెన్ ఉండేవిధంగా చూస్తున్నారు..ప్రస్తుతం ప్రతినెల మూడు లేదా నాలుగు సార్లు మీసేవలో దరఖాస్తు చేసుకున్న వారికి జిల్లా ఆస్పత్రిలో క్యాంపులకు అవకాశం కల్పిస్తున్నాం.. ప్రస్తుతం జిల్లా పరిధిలో నమోదైన 16 వేల పై చిలుకు మంది దివ్యాంగులకు అన్ని ఉపకరణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. ఈ అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలి.. గ్రామాల్లో పెద్దలు సహకారం అందించి మీసేవ లో అప్లికేషన్ పెట్టేలా చూడాలి..

**అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి అర్హులైన వారిని గుర్తించాలి..**

దివ్యాంగులకు ఒక భరోసా కల్పించాలని ఈ రోజు రావడం జరిగింది.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది.. ఇంకా ఎవరైనా రాకపోతే వారి సర్టిఫికెట్ తీసుకొని నమోదు చేసుకోవచ్చు.. ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తున్నాము. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసాం.. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధాని ఉన్నపడు ఏకకాలంలో చేశారు.. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డ్ ఇవ్వలేదు.. సాంకేతిక పరంగా కొంత మందికిరుణమాఫీ కాలేదంటున్నారు..అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం.. 31 వేల కోట్లు రుణమాఫీ కి కేటాయించము..

అప్పుల్లో ఉన్న సంక్షేమ కార్యక్రమాలు లను అమలు చేస్తున్నాము...

# ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో స్వచ్ఛతనం పచ్చదనం



ఇల్లంతకుంట ఆగస్టు8 (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం రోజు స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గడ్డి చెడుగా ఉన్న పరిసర ప్రాంతాల్లో క్లీన్ చేసి చెట్టు నాటడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మన యొక్క చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే రోగాల బారిన పడకుండా ఉంటామని అలాగే ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా చెట్లను నాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట పిఎస్ స్టాప్ అందరు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఏదైన జరిగితే బాధ్యులెవరు

**- విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బసుల సంఖ్య పెంచాలి:**

**- మండల కేంద్రంలో బస్టాండ్ ను ఏర్పాటు చేయాలి:**

**- హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ :**





తంగళ్లపల్లి, ఆగస్ట్ 8, (నిజం చెపుతాం)సిరిసిల్ల సిద్ధిపేట రహధారిని ఆనుకొని ఉన్న తంగళ్లపల్లి మండల పరిధిలో గల జిల్లెళ్ల, నేరెళ్ల, సారంపల్లి, బద్దెనపల్లి, పద్మనగర్ తంగళ్లపల్లి, వివిధ గ్రామాల నుండి సిరిసిల్లకు చదువు కోవడానికి వెళ్ళే విద్యార్థులు సరిగ్గ బస్సులు లేక, ఇబ్బంధి పడుతున్నారనీ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జెస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉదయం 8 గంటల నుండి10 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు బస్సులు సమయానికి రాకా, స్కూల్ కాలేజీలకి వెళ్లే పిల్లలు ఇబ్బంది పడుతున్నారనీ, వచ్చినా అర కోర బస్సులు కూడ నిండిపోయి రావడం ద్వార పిల్లలు డోర్ పక్కన నిలబడడం, బస్సు పైన కూర్చోవడం, జరుగుతుందని, రేపు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్థారని, ప్రమాదం అంచున విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజన్న సిరిసిల్ల ఆర్టీసీ డిఎం గారు, ప్రభుత్వ అధికారులు స్పందించి, జిల్లెల్ల నుండి సిరిసిల్ల వరకు ఉదయం 8 నుండి 11 గంటల మధ్య తిరిగి సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు బస్సుల సంఖ్య పెంచాలని, అలాగే స్తానిక గ్రామాలా కూడలి సముదాయంగా చెప్పు కొనే మేజర్ మండల మైన తంగళ్లపల్లిలో బస్టాండ్ లేక ప్రజలు రోడ్లపైనే గంటల తరబడి నిల్చొని మహిళలు, వృద్ధులు ఇబ్బంది పాడుతూ, వాహనములు ఎక్కడ ఎక్కల్నో తెలియని పరిస్థిని ఏర్పడిందని వెంటనే, తంగళ్లపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ను ఏర్పాటు చేసి, తగు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు.

# పోలీస్ స్టేషన్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం



తంగళ్లపల్లి, ఆగస్ట్ 8,(నిజం చెపుతాం) స్వచ్ఛధనం-పచ్చదనంలి కార్యక్రమంలో భాగంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో ఆవరణలో గురువారం తంగళ్ళపల్లి ఎస్ఐ డి సుధాకర్ ఆధ్వర్యంలో పాత వస్తువులు, అవసరం లేని వస్తువులను తొలగించడంతో పాటు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను, గడ్డి మొక్కలను తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తంగళ్ళపల్లి ఎస్సై చంద్రమౌళి, హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, కానిస్టేబుల్ లు సంపత్, రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్, ఫారుక్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

**- 3రోజులుగా కాలువల పరిశీలన చేపట్టిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**- క్షేత్రస్థాయిలోనే సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**



వనపర్తి బ్యూరో 08 ఆగస్టు (నిజం న్యూస్) : నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా దృష్టి సారించారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గత మూడు రోజులుగా కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాలువలపై పర్యటిస్తూ, పంట కాలువలు, రెగ్యులేటర్లను కాలువల పటిష్టతను పరిశీలించారు గోపాల్పేట మండలంలోని



జాకీర్ధర్ కాలువ గుడిపల్లి రిజర్వాయర్ ప్రధాన కాలువలతో పాటు బుద్ధారం కుడి ఎడమ కాలువల పరిశీలన, పెద్దమందడి, ఖిల్లా ఘనపురం, మామిడమాడ నేరుడు చెరువు, మున్ననూర్, తిరుమలాపూర్, చందాపూర్, ఖాన్ చెరువు, కాలువల నిర్మాణాల పరిశీలనను ఆయన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడుతూ... 15 రోజుల వరకు రైతులకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని అధికారులు నిరాటంకంగా నీటిని విడుదల చేయాలని వారిని ఆదేశించారుకాలువల వెంట ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిధుల మంజూరి గురించి ఆలోచించకుండా పనులు చేయాలని నిధుల గురించి తను చూసుకుంటానని ఎమ్మెల్యే అధికారులకు భరోసా కల్పించారు.రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడకూడదని నియోజకవర్గ పరిధిలోని ప్రతి చెరువుకు నీరందించేందుకు తాను వ్యక్తిగత బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.

## ప్రధానమంత్రిని కలిసి జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎంపీలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,( నిజం న్యూస్ )జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని సహచర పార్లమెంటు సభ్యులు గూడెం నగేష్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాధవనేని రఘునందన్ రావు ఈటల రాజేందర్ లు కలిసి నులుపోగుల దండతో సత్కరించడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అలాగే అనేక సమస్యల గురించి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది,

## జలమండలి అధికారులతో హబ్సిగూడ డివిజన్లో పర్యటించిన కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8( నిజం న్యూస్ )గురువారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్లోని శ్రీనివాసపురంలో జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు స్థానిక ప్రజలు తెలిపిన డ్రైనేజీ సమస్యను అధికారులకు తెలియజేసి సమస్యను త్వరగా పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిజిఎం రజినీకాంత్, ఎఈ రవీందర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## మహంకాళీఅమ్మ ,ఈదమ్మ ఆలయాలలో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,( నిజం న్యూస్)ఉప్పల్ లోని మహంకాళీ అమ్మ ఈదమ్మ ఆలయాలలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి , ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు.బోనాలను పురస్కరించుకొని గురువారం ఉదయాన్నే అమ్మవార్లను రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

## ఎస్ఆర్సీ 5వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,నిజం న్యూస్ )సైంటిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ రీసెర్చ్ సంస్థ 5వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఏఎస్ రావు నగర్ డివిజన్ సాకేత్ టవర్ దెగ్గర జరిగిన సంస్థ వార్షికోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్, ఎస్ఆర్సీ సంస్థ యజమాని శ్రీహరితో కలిసి కేక్ కట్ చేసి. సంస్థ యజమాని శ్రీహరి, మిగతా ఉద్యోగులకు ఈ సందర్భంగా పరమేశ్వర్రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో సీతారామ్ రెడ్డి కేశెట్టి ప్రసాద్ ,పెద్ది శీను ,విట్టల్ నాయక్ ,లింగం ,రాకేష్ యాదవ్ , సత్యనారాయణ ,భూపాల్ రెడ్డి , సుంకు శ్రీకాంత్ రెడ్డి ,నర్సింహా పాల్గొన్నారు,

## ఏబీవీపీ నగర నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 08, (నిజం చెపుతాం):-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆర్మూర్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్మూర్ నగర నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు ఏబీవీపీ టౌన్ కార్యదర్శిగా ప్రీతంను ఎన్నుకోవడం జరిగిందని ఇందూర్ విభాగ్ సంఘటన మంత్రి రాజు సాగర్ జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ జిల్లా కన్వీనర్ దామ సునీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని కలిసి సమస్యలపై చర్చించిన కార్పొరేటర్లు, బండారు శ్రీవాణి వెంకట్రావు, కక్కిరేణి చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8,(నిజం న్యూస్ ) గురువారం జిహెచ్ఎంసి కార్పొరేటర్ లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి,రాజ్యలక్ష్మి, తదితరులు జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని జిహెచ్ఎంసి కార్యాలయంలో కలిసి డివిజన్లో ఉన్న సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కేవలం ఫోటోలకే పరిమితం అయిందని దానివల్ల ప్రజలకు ఎటువంటి పనులు ముందుకు సాగడం లేదని వారు తెలిపారు, డివిజన్లో గత మూడు సంవత్సరాల నుంచి సమస్యలు ఎన్నో పేరుకుపోయాయని. ఎన్ని సార్లు చెప్పినా వాటికి నిధులు ఇవ్వడం లేదని ఇప్పటికైనా ప్రత్యేకనిధులు కేటాయించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కమిషన్ ని కోరారు ప్రజల దగ్గర ముక్క పిండి ట్యాక్సులు వసూలు చేస్తున్నారని కొత్త పద్ధతిలో డ్రోన్ కెమెరాలు పెట్టి మరీ టాక్సీ వసూలు చేసే కార్యక్రమాన్ని చేస్తామన్నారు కానీ ,ట్యాక్సీలు కట్టే ప్రజలకి కనీస సౌకర్యాలు లేక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు కుక్కల బెడద, దోమల బెడద, డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య, విపరీతంగా ఉందని వాటంన్నిటిని త్వరలోనే పరిష్కరించాలని కమిషనర్ కి కార్పొరేటర్లు వినతిపత్రం అందజేశారు,

## శాంతి భద్రతల పరిరక్షణలో డయల్ - 100 సేవలు కీలకం - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్






నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08 (నిజం న్యూస్) ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహాయ సహకారాలు అందించే సదుద్దేశంతో ప్రారంభించబడిన డయల్ 100 సేవల నిర్వహణ పై గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బ్లూ కోట్స్ సిబంధితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొని సిబ్బందికి బ్లూ కోట్స్ వాహనాలను ప్రొజెక్టర్ ద్వారా వాహనాలు తిరిగే రూట్ మ్యాప్ ను, సమయాన్ని చూపిస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... శాంతి భద్రతలు పరిరక్షించడంలో బ్లూ కోట్స్ సిబ్బంది సేవలు ఎంతో కీలకం అని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్కు డయల్ 100 ద్వారా వచ్చిన కాల్స్ కి బ్లూ కోట్స్ సిబ్బంది వీలైనంత త్వరగా స్పందించి సంఘటన స్థలాన్ని చేరుకోవడం ద్వారా నేరం యొక్క తీవ్రతను వీలైనంతవరకు తగ్గించవచ్చని తెలిపారు. ముఖ్యంగా డయల్ 100 కాల్ వచ్చినప్పటినుండి త్వరగా సంఘటన స్థలాలకు చేరుకునేంతవరకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డయల్ 100 కు వినియోగించే టాబ్ లాను జాగ్రత్తగా వినియోగించి 24 గంటలు నెట్వర్క్ లో అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి అని తెలిపారు. సిబ్బంది రాత్రి సమయాలలో, ముఖ్యంగా పట్టణాల ప్రాంతాలలో గస్తీ లు నిర్వహిస్తూ ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ మొబైల్ ద్వారా, టాబ్ ల ద్వారా, లేదా సెట్ ద్వారా కమ్యూనికేషన్ సమాచారాన్ని సంబంధిత సిబ్బందికి చేరవేసి ప్రజల వద్దకు త్వరగా చేరుకునే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి ఉద్యోగపరంగా ఎటువంటి సమస్యలున్న నేరుగా నన్ను సంప్రదించవచ్చని తెలియజేశారు. అనంతరం బ్లూ కోట్స్ సిబంది వాహనాలను ఇన్స్పెక్షన్ నిర్వహించి వాహనాలకు సంబంధించి ఎలాంటి రిపేర్స్ ఉన్న ఎం టి ఓ. కు తెలియజేయాలన్నారు. వాటిని వెంటనే రిపేర్ చేయించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ. ఎన్. లింగయ్య, డయల్ 100 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వ్యాయమ విద్యా ఉపాధ్యాయుల పాత్ర కీలకం. ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08 (నిజం న్యూస్) జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని అధ్యక్షతన జిల్లా వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో వ్యాయమ విద్యా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అలాగే ఉపాధ్యాయల కృషివలన విద్యార్థులు రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయిలో క్రీడలలో పాల్గొంటున్నారు అని అన్నారు. జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా నుండి 14మంది విద్యార్థులు స్పోర్ట్స్ పాఠశాల కు ఎంపికయ్యారు 33 జిల్లాలో ఏ జిల్లా నుండి కూడా ఇంతమంది విద్యార్థులు ఎంపిక కాలేదు అని దాంట్లో వ్యాయామ ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని వ్యాయమ విద్యా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తానని, అలాగే మండల జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు కొంత బడ్జెట్ కేటాయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు, పాఠశాలలో క్రీడల కోసం వ్యాయమ విద్యా ఉపాధ్యాయులకు టైం టేబుల్ పీరియడ్స్ అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఎస్ జీ ఎఫ్ సెక్రెటరీ నర్సిములు మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో క్రీడల నిర్వహణ గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాయమ ఉపాధ్యాయులు వారికి ఎస్ ఏ ఫీజికల్ ఎడ్యుకేషన్ గా ప్రమోషన్ అందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి చేతుల మీద సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ విద్యాసాగర్,ఎస్ ఓ శ్రీనివాస్,డి వై ఎస్ ఓ వెంకటేష్,గ్రౌండ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మరియు జిల్లా లోని వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా తమ గురువుని సన్మానించిన శిష్యులు



భద్రాచలం ఆగస్టు 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలంలోగత20సంవత్సరాలుగా విద్యార్థులకు విలువలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తూ ఉన్నత స్థానాలను కైవసం చేసుకుంటున్న బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బి.ఎన్.ఆర్ ను తన పుట్టినరోజు సందర్భంగా ఆయన శిష్యులు బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చెన్నం హనుమంతరావు,సెక్రటరీ యడారి శివరామకృష్ణ ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగావారుబ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్ గురించి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీప్రాంతంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు పోతూ, అదేవిధంగా తన విద్యాసంస్థల్లో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ, విద్యార్థులకు తనదైన శైలిలో ఉన్నత విద్యను అందిస్తూ వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించేల చేస్తున్న కృషివళుడు బి.ఎన్.ఆర్ అని,అంతేకాక గతంలో ఒక మామూలు ప్రైవేట్ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి కూడా ఎంతోమంది పిల్లలను తీర్చిదిద్ది ఉన్నత స్థానాలను అధిరోహింపజెసి, ఈనాడు విద్యాసంస్థలకు అధిపతి గా మారడం మామూలు విషయం కాదన్నారు,దానికి కారణం ఆయన కృషి పట్టుదల క్రమశిక్షణ ఆయన్ని ఇంత గొప్పవాణ్ణి చేశాయని, ఆయన మా గురువుగారిని గర్వంగా చెప్పుకునేలా చేశారని, ప్రస్తుత రోజుల్లో నిన్న చేసిన సహాయాన్ని తెల్లారితే మరిచిపోయే మనుషులు ఉన్న ఈ సమాజంలో,తన ఉపాధ్యాయ వృత్తికి పునాది వేసిన ఒక గొప్ప విద్యాదాత కీర్తిశేషులు మాగంటి సూర్యం ఇప్పటికీ తన విజయాల్లో వెనకఉండి ముందుకు నడిపిస్తున్నాడు అంటూ అనుక్షణం చెప్పుకోవడం ఆయన నిబంధన నిబద్ధతకు నిదర్శనం, ఆయన రూపం బిఎన్ఆర్ మనసులోనే కాదు తన విద్యాసంస్థల్లో పెట్టుకోవడం తన నీతి నిజాయితీలకు ఆదర్శనం అన్నారు, ఇటువంటి మహోన్నత వ్యక్తి మా గురువు అని ఆయన్ని సన్మానించడం అందులోకి ఆయన జన్మదిన సందర్భంగా ఘనంగా సన్మానించడం అనేది మా అదృష్టం గా భావిస్తున్నామని, మా గురువు విద్యారంగంలో మరిన్ని బ్రాంచిలను ఏర్పరచి ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. ఆయనకు మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ .ఆ షిరిడి సాయినాధుని ఆశీస్సులు ఆయన కుటుంబానికి విద్యార్థిని విద్యార్థులకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు,

## నిజామాబాద్ లో 500 గ్రాముల గంజాయి స్వాధీనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 08, (నిజం చెవుతాం): -జిల్లాలోని నవీపేట్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో గురువారం గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది దాడులు నిర్వహించారు. సయ్యద్ రఫీక్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి 500 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్, ఎస్సై నర్సింహాచారి, భూమన్న, బోజన్న, అవినాశ్ పాల్గొన్నారు.

## రాందేవ్ నూతన ప్లేవుడ్ షాప్ ఓపినింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 8 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు రాందేవ్ ప్లైవుడ్ %ఊ% హార్డ్వే ర్%ఊ% గ్లాస్ నూతన షాప్ ఓపినింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గోని శు భాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులు నిజం న్యూస్ సత్యనారాయణ మహా న్యూస్ వెంకటాచారి లోకేష్ వెంకటేశ్వర్లు మరియు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



భద్రాచలం ఆగస్టు 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో న్యూఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర మాలల మహా ధర్నాను ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ దళితులు ఉన్నయా కులాలు వ్యతిరేకించాలని దాసరి శేఖర్ అన్నారు కేవలం బిజెపి ప్రభుత్వం జడ్జిల్ని కనుసైగల్లో ఉంచుకొని బెదిరింపులు గురి చేస్తున్నారని వర్గీకరణ తక్షణమే నిలిపివేయాలని రాజ్యాంగాన్ని ఇచ్చి నుచేయాలనినరేంద్ర మోడీ కులాలలో చిక్కుచిచ్చు పెడుతున్నాడని దీని తీవ్రంగా జంతర్ మంతర్ దగ్గర ఖండియడం జరిగింది.

## జక్కంపూడి కృష్ణమూర్తి ప్రేమలత సంస్కరణ సభ



తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం (నిజం చెప్తా న్యూస్ న్ త్ ు ఎ లి కాంసెన్సీ).....8.8.2024. నా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో జక్కంపూడి కృష్ణమూర్తి ప్రేమలత సంస్మరణ సభకు వచ్చినటువంటి ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరావు కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు తదితర అన్ని పార్టీల నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని జక్కంపూడి కృష్ణమూర్తి గత 45 సంవత్సరాల నుండి సుదీర్ఘ రాజకీయం అల్పెరగని రాజకీయంగా చేసి ఎన్నో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి వ్యక్తి తల్లాడ మండలంలో తిరుగులేని నాయకుడు అని పేరు తెచ్చుకున్న జక్కంపూడి కృష్ణమూర్తి మన నుండి విడిపోయినందుకు చాలా బాధాకరంగా ఉందని అందరూ మౌనం పాటిస్తూ కృష్ణమూర్తి ప్రేమలత చిత్రపటానికి పూలమాల తో శ్రద్ధాంజలి ఘటించిన ఆరు

## వినాయక్ నగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 08, (నిజం చెవుతాం): -నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను గురువారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. సాధారణ ఎన్నికలు ముగిసి, నిర్ణీత గడువు పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, అంబదాస్, రాజేశ్వర్, రాజాగౌడ్ ఉన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్ టోర్నీలో బంగారు పతకం

## - సాధించిన భద్రాచలం క్రీడాకారిణి




భద్రాచలం ఆగస్టు 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: హైదరాబాదులో నిర్వహించిన అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ టోర్నీలో భద్రాద్రి జిల్లా క్రీడాకారులు పదిమంది పాల్గొనగా ఆరుగురు పతాకాలు సాధించారని అథలేటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె మహీధర్. తెలిపారు. హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో బుధవారం జరిగిన పోటీల్లో జిల్లాకు మూడు బంగారు రెండు రజిత ఒక కాంస్య పతాకం దక్కాయని వెల్లడించారు. ఇందులో భద్రాచలం కు చెందిన ఎస్కే అఫ్రీన్.తేజలు జావెలిన్ త్రో లో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిమహీధర్ కోచ్ జన్ను గిరిప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

# ధాన్ ఫౌండేషన్ వారి జీవ వైవిధ్య అభివృద్ధి మొక్కల నాటే కార్యక్రమము




ఆగస్టు 8(నిజం చెపుతాం న్యూస్): జురుపాడు మండల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని మొత్తం 8 మండలాల్లోధాన్ ఫౌండేషన్ ఐటిసి వారు రైతుల కోసం ఎస్ఎంసి వర్కులు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ధాన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భాగంగా చేస్తూ ఉంటారుదాన్ ఫౌండేషన్ మరియు (ఐటిసి-ఎమ్మెస్ కె) వారి సంయుక్త ఆధ్వర్యం లోజీవ వైవిధ్య అభివృద్ధి కార్యక్రమం లోభాగంగా చెరువు కట్టల పైన పల్లె ప్రకృతి వనంలో,క్రీడా ప్రాంగణం మొక్కలు నాటే కార్యక్రమముని ఈరోజు గోపతండా గ్రామము, జులూరుపాడు మండలం నందుగల చెరువుకట్ట పైన మరియు పల్లెప్రకృతి వనం నందు మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ మాట్లాడుతూ పర్యావరణంకి మొక్కలు నాటడంచాలా ముఖ్యం, మొక్కలు ప్రతి ఒక్కరు నాటడం బాధ్యతగా తీసుకొని పర్యావరణాన్ని రక్షించాలి అని చెప్పారు అలాగే ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి పంచాయతీ లోని నర్సరీలలో మొక్కలు అందుబాటులోఉన్నాయ్ వాటిని తప్పకుండా ఉపయోగించుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమం కు జులూరుపాడు ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ రుక్మిణి దేవి, జులూరుపాడు ఎంపీ ఓ తులసిరామ్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మినర్సయ్య,వయలగ కమిటీ సభ్యులు,దాన్ ఫౌండేషన్ సిబ్బంది సురేష్,స్వరాజ్ హాజరు కావడం జరిగింది.

# అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమం




భద్రాచలం ఆగస్టు 8 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నేడు అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో న్వచ్ఛదనం,వచ్ఛదనం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతతో మెలిగితే ప్రజలు రోగాల బారిన పడరు అని వర్షాకాలం జాగ్రత్తలు తీసుకోకపోతే విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని అన్నారు, గ్రామాల్లో మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి నుండి వరప్రసాదంగా అందరం ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందవచ్చు అంటూ స్వచ్ఛదనం పచ్చదనం అందరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ముజాహిద్ ఆయనతో పాటు స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా ఆడిట్ అధికారి వెంకటేశ్వర రెడ్డి, అదేవిధంగా ఎంపీడీవో జమాల రెడ్డి, ఎంపీఓ సునీల్, ఐకెపి నాగార్జున తో పాటుపలువురుఅధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ దనం - పచ్చ దనం కార్యక్రమం




పెనుబల్లి, ఆగస్టు 8(నిజం న్యూస్ )స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం లో భాగంగా గురువారం వివం బంజర్ హైస్కూల్ లో విద్యార్థులకు అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీ రక్షణ, ప్లాస్టిక్ వాడకం, నిషేధం పై వ్యాసరచన,ఉపన్యాసం పోటీలు నిర్వాహించి, గెలుపొందిన విద్యార్థులకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా బహుమతులను, సర్టిఫికెట్ లను అందచేశారు ,ఈ సందర్భంగా అడవుల రక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలన్నారు , అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం లో పిచ్చి మొక్కలను, చెత్త ను తొలగించిపరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ఉపాధ్యాయులు రామారావు, రవి , డిఆర్ఓ పి సురేష్ కుమార్, ఎఫ్ ఎస్ ఓ, ఎఫ్ బి ఓ ప్రసాదలింగం,అరుణ ,కిషోర్, లావణ్య , మస్తాన్ రావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో మాట్లాడుతున్న గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి



భద్రాచలం ఆగస్టు 8 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎటపాక మండలం గుండాల సచివాలయంలో స్థానిక సర్పంచ్ మరియు, పురుషోత్తపట్నం సర్పంచ్ ఆధ్వర్యంలోముందస్తు ఫ్లడ్ మీటింగ్ మరియు పారిశుద్ధ్యంఅనే అంశాలమీద స్థానిక ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో విపరీతంగా కురుస్తున్న వర్షాల కారణంగా, వాగులు, వంకలు, కాలువలు,చెరువులు,అలుగులు, బాగా పొంగిపొర్లుతున్నాయి కావున ప్రజల అటువైపునకు వెళ్లకూడదని మరియు గోదావరి కూడా మళ్లీ పెరిగే అవకాశాలు ఉన్నాయి కావున వరదముంపునకుగురయ్యేటువంటి కుటుంబాలు ఏవైతే ఉన్నాయో వారందరూ కూడా జాగ్రత్తగా ఉండాలనిసూచించారు. అంతేకాకుండా వర్షాకాలంలో ఇంట్లో మన పరిసరాలలో వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని, ఒకవేళ ఉన్నట్లయితే, ఆ నిల్వ ఉన్న నీటిలో చిన్న పురుగులుగా తయారై, తద్వారా దోమలుగా తయారయ్యే ప్రమాదం ఉంటుందని సూచించారు. అంతేకాకుండా వర్షాల కారణంగా ఆస్తమానం తడవడం వలన విష జ్వరాలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి కావున జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మరియు ఇళ్లలో దోమల బారి నుండి కాపాడుకొనుటకు దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. మరియు సచివాలయ అధికారులకు ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేసుకుంటూ బ్లీచింగ్ చల్లాలని మరియు మెడికల్ సిబ్బంది ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంపులు కండక్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డిగుండాల సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధా ఆదినారాయణ, వార్డు మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావు, మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఏపీలో ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని

## - మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్




భద్రాచలం ఆగస్టు 8 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏపీలోఉన్నఐదుపంచాయతీలను తెలంగాణలో కలపాలని మాల మహానాడు కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ జంతర్మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమం చేయటం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి మాట్లాడుతూ భద్రాచలంలో రాష్ట్ర ఐడిపోయినాక భద్రాచలం అభివృద్ధి చాలా దూరమైందని తెలంగాణలో ఉన్న ఐదు పంచాయతీల్లో ఏపీలో కలిపి ప్రజలు ఇబ్బంది గురి చేస్తున్నారని ఈ మధ్యకాలంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకలిసిఐదుపంచాయతీలు త్వరలో పరిష్కరిస్తానని చెప్పినప్పటికీ తక్షణమే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి పరిష్కారం చూపించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనగా అర్జున్ చరణ్ గాజుల పున్నమ్మ శోభ జంగాల శ్రీనివాస్ చెరుకు రామచందర్ చింతమల్ల బాలకృష్ణ రమేష్ వెంకటేశ్వర్లు రూప కుమారి శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎఫర్ట్ - క్రై ఆర్ట్ ఫెస్ట్ ను ప్రారంభించిన అధికారులు



బోనకల్: ఆగస్టు 8 నిజం చెపుతా%శీ% ఆడపిల్లలు సంపూర్ణ విద్యను పూర్తి చేసుకున్నప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని మండల రెవెన్యూ అధికారి అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. ఎఫర్ట్ - క్రై సంస్థ ఆధ్వర్యంలో పూరీ పడాయి దేశ్ కి బలాయి అనే ప్రోగ్రాంలో భాగంగా బాలికల విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెబుతూ చేస్తున్న వివిధ కార్యక్రమాలతో పాటు మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆమె నేర్చుకోగలదు, ఆమె నాయకత్వం వహించగలదు అనే టైటిల్ తో ఆడపిల్లల చదువు గొప్పతనాన్ని తెలియజేస్తూ ప్రతి ఆడపిల్ల చదువుకునే ప్రపంచం అనే అంశంపై ఆర్ట్ ఫెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ విధంగా నిర్వహించిన ఆర్ట్ లు అన్నింటిని స్థానిక మండల వనరుల కేంద్రం ఆవరణలో ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి స్థానిక తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ పిల్లల్లో చాలా గొప్ప సృజనాత్మకత దాగి ఉంటుందని దానిని వెలికి తీయుటకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని అన్నారు. పిల్లల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ఎఫర్ట్ సంస్థను అభినందించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వివిఎస్ శాస్త్రి మాట్లాడుతూ ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే నానుడు ఎప్పటినుంచో వాడుకలో ఉందని అదేవిధంగా ఆడపిల్లలు చదువులో రాణించినప్పుడే వారు సామాజికంగా, ఆర్థికంగా బలపడతారని అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. మధుబాబు మాట్లాడుతూ పిల్లల్లో నేర్చుకునే జిజ్ఞాస అధికంగా ఉంటుందని వాటికి తగినట్లుగా శిక్షణ ఇచ్చినట్లయితే ప్రతి పిల్లవాడు చాలా గొప్పగా తయారవుతారని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల యొక్క చదువు ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ నోడల్ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఇలాంటి మానసిక వికాసం పెంచే కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని దానివల్ల చదువులో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మలత, ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్, సిబ్బంది , అరుణ, నరసమ్మ, రాణి, కార్తీక్, ఉషా, లాల్ బీ, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బోనాల జాతర



ఖమ్మం బ్యూరో ఆగస్టు 8 (నిజం చెపుతాం న్యూస్) విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రావణమాసం మొదటి గురువారం నాడు ముత్యాలమ్మ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. శ్రీ గణేష్ బోనాలనిలయం వద్ద గల శ్రీ వినాయక మందిరం దగ్గర నుండి విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం వారు 108 కళాశాలతో బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో మేళ తాళాలతో నృత్యాలు చేసుకుంటూ గవర్నమెంట్ హాస్పటల్ , జమ్మిబండ , పాకబండ బజార్ మీదుగా ముత్యాలమ్మ గుడికి చేరుకుని బోనాలు మరియు కళాశాలతో పాటు అమ్మవారికి శారీ , జాకెట్ ముక్క , గాజులు , పూలు సమర్పించారు. ఈ శోభాయాత్రలో దాదాపుగా 500 మంది మహిళలు పాల్గొని విజయవంతం చేశారు . దేశంలో హిందూ ధర్మం కోసం హిందూ ఐక్యత కోసం విశ్వహిందూ పరిషత్ పలు విధాలుగా దైవ కార్యక్రమాలు భజనలు , పూజలు చేస్తూ , బోనాల జాతర ద్వారా ధర్మం కోసం చేసే కార్యక్రమం లో ఖమ్మం జిల్లాలో మొట్టమొదట గురువారం ఈ బోనాల జాతరను చేయడం ఆనందకరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ , కార్యదర్శి బొడ్డు కృష్ణ , విభాగ కార్యదర్శి బాలాజీ , కోశాధికారి పసుమర్తి రవి , నగర అధ్యక్షుడు టీవీ రాజు , నగర కార్యదర్శి శ్రీనివాస్ , చాలమల వెంకటేశ్వర్లు , సహ కార్య దర్శి వేంపటి శ్యాం ప్రసాద్ , కూచిపూడి లక్ష్మి నారాయణ , మాతృశక్తి అధ్యక్షురాలు కనగంటి నాగమణి , విశ్వహిందూ పరిషత్ మహిళా కార్య కర్తలు కొల్లా అరుణ , కూచిపూడి భానుమతి , నాగండ్ల నాగమణి , రుద్ర పద్మావతి , సరస్వతి , అనుష , సోనీ , విజయ , నున్న కృష్ణప్రియ , భవాని చౌదరి , వసంత లక్ష్మి , కల్పన , జానకి, ఉమా, ఆమని, విజయ లక్ష్మి , సునీత , అనిత తదితరులు పాల్గొన్నారు .

# ఫలించిన సిపిఐ ఎం పోరాటం

భద్రాచలం ఆగస్టు 8 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి 200 పడకల ఆసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బంది కొరతతో ప్రభుత్వ వైద్యం పేదవాడికి అందని పరిస్థితి ఏర్పడ్డ తరుణంలో ధర్మాస్పత్రి పై దయ చూపండి అంటూ సిపిఐఎం చేసిన దశల వారి పోరాటం సత్ఫలితాలను ఇస్తుంది. ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోగా ఉన్న సిబ్బందిని కూడా బదిలీ చేయటం నిరసిస్తూ సిపిఐఎం ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కి వినతి పత్రం అందించడంతోపాటు ఆస్పత్రి ఎదుట నిరసన దీక్షకు సైతం దిగిన విషయం తెలిసిందే. అంతటితో ఆగకుండా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శనకు వచ్చిన కమిషనర్కు సైతం వినతి పత్రాన్ని అందించడంతో పాటు భద్రాచలం పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రులకు విన్నపించటం ఒకవైపున సామరస్యంగా ప్రభుత్వ పెద్దలను విన్నపించడంతోపాటు మరోవైపు ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించిన ఫలితంగా గురువారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పదిమంది వైద్యులను నియమించారు. గతంలో 30 పడకల ఆసుపత్రిగా ఉన్న భద్రాచలం ఏరియా ఆస్పత్రిని అప్పటి సీపీఐఎం ఎమ్మెల్యే కుంజ బుజ్జి నిధులతో 100 పడకల ఆసుపత్రిగా అర్లక్ష్యానికి గురవుతూ కనీస వైద్యం కూడా అందించలేని పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో సిపిఐఎం ఆధ్వర్యంలో జరిగిన దశల వారి పోరాట ఫలితంగా గురువారం నుండి వైద్యుల నియామకం ప్రారంభం కావడంతో ఈ ప్రాంత ప్రజలు

# అటవీ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ దనం - పచ్చ దనం కార్యక్రమం




పెనుబల్లి, ఆగస్టు 8(నిజం న్యూస్ )స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం లో భాగంగా గురువారం వివం బంజర్ హైస్కూల్ లో విద్యార్థులకు అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీ రక్షణ, ప్లాస్టిక్ వాడకం, నిషేధం పై వ్యాసరచన,ఉపన్యాసం పోటీలు నిర్వాహించి, గెలుపొందిన విద్యార్థులకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా బహుమతులను, సర్టిఫికెట్ లను అందచేశారు ,ఈ సందర్భంగా అడవుల రక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలన్నారు , అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం లో పిచ్చి మొక్కలను, చెత్త ను తొలగించిపరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ఉపాధ్యాయులు రామారావు, రవి , డిఆర్ఓ పి సురేష్ కుమార్, ఎఫ్ ఎస్ ఓ, ఎఫ్ బి ఓ ప్రసాదలింగం,అరుణ ,కిషోర్, లావణ్య , మస్తాన్ రావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## - న్యూ డెమోక్రసీ నేత ముసలి సతీష్.



భద్రాచలం ఆగస్టు 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న ఇంకా ఆదివాసులపై దాడులు,దోపిడీ జరుగుతూనే ఉన్నాయని చర్ల మండలం కలివేరులో సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సధస్సులో ఏఐటిఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం మండల నాయకుడు కారం సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీపార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి కార్యదర్శి ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూనూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసీలను అడవులనుండి గెంటి వేయడం కోసం ప్రయత్నాలు ప్రభుత్వాలు పాలకులు చేస్తున్నా రని వారు అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలుచేయడంఆక్రమించుకోవడం అక్రమ కేసులు పెట్టడం ఆదివాసీలను వేధించడం నూతన ఆర్టీసీ సంరక్షణ నియమాలలో భాగమేనని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక చర్య నిరసిస్తూ ఈ నెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సదస్సులలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి ముత్తయ్య సీతమ్మ సమ్మక్క లక్ష్మి ఆదిలక్ష్మి వెంకటమ్మ సప్త నాగలక్ష్మి జ్యోతి కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జరిపి జయప్రదం చేయండి

## - కన్నా రాజు ఆదివాసి తెగల సమన్వయ కర్త

భద్రాచలం ఆగస్టు 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా యావత్ ఆదివాసీ తెగల సమాజానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఐక్యరాజ్యసమితి సూచించిన విధంగా జాతి కోసం జాతి అస్తిత్వం కోసం జాతి ప్రయోజనాల కోసం మన యొక్క హక్కుల్ని చట్టాలను కాపాడడం కోసం అహర్నిశలు శ్రమించి అంతఃకరణ శుద్ధితో పనిచేస్తూ మన యొక్క హక్కులను సాధించాలని ఆ దిశగా ఆదివాసి సమాజంలో ఉన్నటువంటి దొరలు పటేళ్లు పూజారులు పేరంటాలు తలపతులు దేవర బాలలు యువతీ యువకులు ప్రతి ఒక్కరు కూడా జాతిఅస్తిత్వంకోసంకనుమరుగైపోతున్నటువంటి ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం ఐక్య ఉద్యమాల ద్వారా ముందుకు రావాలని ఇప్పటికే ఆదివాసుల యొక్క హక్కులు కాలరాసే విధంగా ప్రభుత్వాల యొక్క వ్యవహార శైలి ఉన్నదని రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు ఆదివాసి పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని షెడ్యూల్ ఏరియా ప్రాంత చట్టాలను హక్కులను పరిరక్షించే విధంగా పోరాటం చేయాలని తెలియజేస్తున్నాను.

# కొత్త కొమ్ముగూడెం గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పంచాయితీ పరిధిలోని పునరావాస గ్రామమైన కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు గురువారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది.

సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో భాగంగా కొత్త కొమ్ముగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు మరియు ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసినారు. ఈ వైద్య శిభీరంలో మొత్తం 85 మందికి సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త కొమ్ముగూడెం గ్రామం కమ్యూనిటీ హాల్ మరియు గిరిజన ప్రాథమిక పాఠశాల మరియు గ్రామంలోని అన్నీ వీధులలో దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయడంతో పాటు కాలువలలో రోడ్డుకు ఇరువైపుల బ్లీచింగ్ చల్లడం జరిగింది. వ్యాధుల బారిన పడకుండా గృహ మరియు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించవలసిన ఆవశ్యకత పై సింగరేణి వైద్యులు కొత్త కొమ్ముగూడెం గ్రామస్తులకు అవగాహన కలిపించడం జరిగిందని డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్యులు ఇన్నయ్య ఏరియా హాస్పిటల్ సిబ్బంది రూప, పీ. నందిని, సేవ కో ఆర్డినేటర్ కె. వీ. మారేశ్వర రావు, మాజీ సేవ కో ఆర్డినేటర్ యండి యూసఫ్, పెద్ద సంఖ్యలో కొత్త కొమ్ముగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10వ తేదీన జరగబోయే బీసీల సత్యాగ్రహ దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



శేరిలింగంపల్లి, 08 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్, ఆగస్టు,8న సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని ఈనెల 10వ తారీఖు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్నట్లు బీసీ నాయకులు వెల్లడి చేశారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మండల్ సిఫార్సుల మేరకు రిజర్వేషన్లు కల్పించడం లేదని అన్నారు. బీసీలు తమ హక్కులు తాము సాధించుకోవాలంటే శాంతియుతంగా సత్యాగ్రహ దీక్ష ఒక్కటే మార్గం అని ఈ సత్యాగ్రహ దీక్షకు అందరి మద్దతు కావాలని ప్రతి ఒక్క బిసి నాయకులు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమగ్ర కుల జనగణన జరపాలని బీసీలకు దామాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలని స్థానిక సంస్థలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలని బీసీల హక్కులు బీసీలే అనుభవించేలా మనందరం ముందుకు నడవాలని నడుం బిగించాలని ఆగస్టు పదవ తారీఖున జరగబోయే సత్యాగ్రహ దీక్షలో ప్రతి బీసీ నాయకుడు పాల్గొనాలని బిసి ప్రజల మద్దతు కావాలని కోరారు.

## మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



**- స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు ముందుకు రావాలి.**
**- అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్.**

మహేశ్వరం, ఆగస్టు 8 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరాలలో పచ్చదనం స్వచ్ఛతనం పై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పచ్చని చెట్లు మన ప్రగతికి మెట్లు అని అన్నారు. మున్సిపాలిటీలో పచ్చదనాన్ని పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు. పచ్చదనం స్వచ్ఛదనంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. అంటువ్యాధులు రాకుండా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. తడి, పొడి చెత్త లను వేరుచేసి డంపింగ్ యార్డ్ లో వేసే విధంగా చూడాలన్నారు. మనం పరిశుభ్రత పాటిస్తే అంటువ్యాధులు దూరంగా ఉంటాయని అన్నారు. మొక్కలను నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలని అన్నారు. తడి పొడి చెత్తలను వేరుచేసి డంపింగ్ యార్డ్ లో వేసి కంపోస్ట్ ఎరువులను తయారు చేయాలన్నారు. అనంతరం రావిరాల డంపింగ్ యార్డ్ ను ఆమె పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కాంటేకర్ మధుమోహన్, కమిషనర్ వెంకటరాం, కౌన్సిలర్లు బోద యాదగిరి రెడ్డి, వై శివకుమార్ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు రఘు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**- మహేశ్వరం మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి.**

మహేశ్వరం, ఆగస్టు 8 నిజం, న్యూస్ ప్రతినిధి:సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం మండల ప్రత్యేక అధికారి శ్రీ లక్ష్మీ అన్నారు. గురువారం మహేశ్వరం, సిరిగిరి పురం గ్రామాలలో పచ్చదనం స్వచ్ఛద నంలో భాగంగా ఎంపీడీవో శైలజ రెడ్డి తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఆమె అన్నారు. మొక్కలు పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహద పడతాయనీ అన్నారు. పచ్చని చెట్లు జీవకోటికి ప్రాణదాతలు అని అన్నారు. విద్యార్థులకు మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి వివరించారు. హాస్టల్లో విద్యార్థులకు అందించే ఆహారంపై ఆమె ఆరా తీశారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఆమె అధికారులకు సూచించారు. రోడ్లపై మంచినీరు నిల్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవీందర్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీలు సుజాత, శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ...



గోల్కొండ ఏసీపీకి వినతిపత్రం అందించిన బీజేవైఎం నాయకులు...

గండిపేట్, జూలై 8 (నిజం చెపుతాం): ఈనెల 10వ తేదీన భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం అధ్యక్షులు నితిన్ నందుకర్, బిజెపి గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎస్సీ మోర్చా కార్వాన్ ఇన్చార్జి పూర్ణచందర్ రావు ఆధ్వర్యంలో గోల్కొండ ఏసీపీకి తిరంగా బైకు ర్యాలీ అనుమతి కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు గోల్కొండ కోట నుంచి లంగర్ హౌస్ మీదుగా కార్వాన్ దర్బార్ మైసమ్మ, పురాణా పూల్, జిమ్మీ రాత్ బజార్, భర్తన్ మార్కెట్, సిద్ది అంబర్ బజార్ మస్జీద్, గౌలిగూడ, గురుద్వార్, కోటి చౌరస్తా మీదుగా మొహింజా మార్కెట్ వరకు ఈ బైక్ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఈ బైక్ ర్యాలీ కోసం అనుమతుల కోసం గోల్కొండ ఏసిపి ఫయాజ్ ఖాన్ కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఇంద్రసేనారెడ్డి, గోవర్ధన్ రావు, శ్రీకాంత్, గోపాల్, సిద్ధార్థ, శ్రావణ్ వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వరా..?






చేవెళ్ల, ఆగస్టు 08 (నిజం న్యూస్) : వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఐదు నెలలు కావొస్తున్న ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆ మోడల్ స్కూల్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది (అటెండర్ రాజ్ కుమార్, నైట్ వాచ్మెన్ వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్, వ్యాయమ ఉపాధ్యాయులు కొండారెడ్డి) ప్రిన్సిపాల్ సత్య సిద్ధార్థినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మోడల్ స్కూల్ లలో పనిచేస్తున్న 36 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నరన్నారు. బడ్జెట్ రాలేదు అనే సాకుతో మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు అనే వాదన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తెలియజేస్తున్నారు. ఇది ఎవరి మాయాజాలం.. ఏజెన్సీలదా? లేదా పని చేయించుకునే అధికారులదా? బడ్జెట్ రాలేదా? లేక కావాలనే గత అధికారుల ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నారా? అనే విషయాన్ని వ్యక్త పరచడం వారు ఎంత మనోవేదనకు గురయ్యారో అద్దం పడుతుంది. వచ్చి రాని వేతనాలు కూడా సరిగా ఇవ్వకపోవడంపై కుటుంబ పోషణ భారంగా మారిందని పూట గడవక ఇబ్బంది పడుతున్నాం అనే ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మా శ్రమను దోపిడీ చేస్తున్నారే తప్ప ఆ దోపిడికి తగ్గట్టు సరైన టైంలో వేతనాలు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న మాపై వివక్ష ఎందుకని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీలు రెన్యూవల్ కాకపోవడంతో వల్లనే వేతనాలు ఆగిపోయాయని అధికారులు చెబుతున్నరన్నారు. పాత ఏజెన్సీలను రద్దు చేసి కొత్త ఏజెన్సీల కోసం కలెక్టర్ టెండర్లు వేశారని, దాంతో ఆలస్యం అవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నరన్నారు. వెంటనే ఏజెన్సీలను రెన్యూవల్ చేసి పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాపై కూడా సరియైన దృష్టి పెట్టాలని, సరైన టైం కి వేతనాలు చెల్లిస్తే ఇంకా ఎంతో ఉత్సాహంగా పనిచేస్తామని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తెలియజేసారు. తక్షణమే కలెక్టర్ స్పందించి, ప్రభుత్వ అధికారులు దీనిపై చర్య తీసుకుని త్వరితగతిన కొత్త ఏజెన్సీలను ఏర్పాటు చేసి తమ సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.

## మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,మనందరి బాధ్యత గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, 08 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో జి.హెచ్.ఎం.సి ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నాలాల వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం చేయడం కేవలం ప్రభుత్వ కార్యక్రమం గానే భావించవద్దని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుంటే పచ్చదనం స్వచ్ఛదనం కల సహకారం అవుతుందన్నారు కొద్ది రోజులకు కార్యక్రమాన్ని పరిమితం చేయడం వల్ల ఆశించిన లక్ష్యాలకు చేరుకోలేమని నిత్య ప్రక్రియగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని తెలిపారు.కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు,సామాజిక వేత్తలు అందరి సమిష్టి కృషి తో బస్తీలు,కాలనీ లు ఆదర్శవంతమైన, సుందరవనంగా తీర్చిదిద్దడానికి ఎంతో ఉపయోగపడుతుంది అని, అందరి సమిష్టి కృషి తో, అందరి భాగస్వామ్యం తో మన ప్రాంతలను అభివృద్ధి పరుచుకోవాలని , అదేవిధంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మరియు నీటి నిల్వ డ్రమ్ములు వారంలో ఒకసారి పూర్తిగా నీళ్లు తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు మరియు దోమల నివారణకు సాధ్యమవుతుంది అని అదేవిధంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు తదితర సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఇప్పటి నుంచే ప్రజలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని. వర్షా కాలంలో ఎలాంటి రోగాలు రాకూడదంటే ఇప్పటి నుండే మనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అందుకు ప్రతి ఒక్కరూ తమ సొంత గృహాలు, తమ పరిసరాల పారిశుద్ధ్యం, పరిశుభ్రత పైన దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనే అవకాశం ఉందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,జి.హెచ్.ఎం.సి అధికారులు, సైట్ ఇంజనీర్ సోమ్నాథ్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు కృష్ణ,ఎన్టీఆర్ నగర్ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు పడలే...




**- మూడు నెలలు గడుస్తున్నా అందని జీతాలు**
**- ఔట్ సోర్సింగ్, అవర్లీ బేస్డ్, ఒకేషనల్ ఎడ్యుకేషన్ టీచర్లదీ అదే పరిస్థితి**
**- ట్రెజరీ ద్వారా ప్రతినెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలి**
**- చేవెళ్ల మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల డిమాండ్**

చేవెళ్ల, ఆగస్టు 08 (నిజం న్యూస్) : రాష్ట్రంలోని రెగ్యులర్ ఉద్యోగులందరికీ ఒకటో తేదీనే వేతనాలిచ్చామని ప్రభుత్వం ప్రకటిస్తునప్పటికీ మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు మూడు నెలలు గడుస్తున్నా జీతాలు ఇంతవరకు రాకపోవడం గమనార్హం. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలకు చెందిన మాడల్ స్కూల్ టీచర్లకు ఇప్పటివరకు వేతనాలు అందలేదు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని మాడల్ స్కూల్ టీచర్లకు మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు జీతాలు అందలేదని గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో జీతాల కోసం స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి, ఫ్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ ప్రిన్సిపాల్ టేనావతి మాట్లాడుతూ.. మూడు నెలలు గడుస్తున్నా మాడల్ స్కూల్ టీచర్లకు ఇప్పటివరకు జీతాలు అందలేదన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న అవర్లీ బేస్డ్ టీచర్లది, ఒకేషనల్ ఎడ్యుకేషన్ టీచర్లదీ అదే పరిస్థితి అన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకైతే నాలుగైదు నెలల నుంచి జీతాలు రావడం లేదన్నారు. దీంతో టీచర్లకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. దీని మూలంగా బ్యాంకుల ఈఎంఐలు, పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలు, పాల బిల్లు, ఇంట్లో సరుకులు, ఇలా ఇతర అవసరాలకు అప్పు చేయాల్సి వస్తుందని, మరోవైపు కొంతమంది ఉపాధ్యాయులు బ్యాంకుల్లో తెచ్చిన అప్పులకు ఈఎంఐలు సకాలంలో కట్టకపోవడంతో బ్యాంకుల్లో చెక్ బౌన్స్ అవుతుందని, సిబిల్ స్కోర్ పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పదకొండు సంవత్సరాలు గడిచిపోతున్నా బదిలీలు లేకా అవస్థలు పడుతున్నమన్నారు. మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు జీతాలు రాకపోవడంతో ఈఎంఐ, ఇతర ఇంటి అవసరాలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయుల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ట్రెజరీ ద్వారా ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, వంశీధర్ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ గౌడ్, రుక్మిణీ, శ్రీదేవి, ఆస్మా, అమీర్, అనంత, యశోద, సుధీర, ఆంజనేయులు, శ్రీనివాస్, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేదునూరు అంగన్ వా డి సెంటర్ ను పరి-శీలించిన అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్



మహేశ్వరం, ఆగస్టు 8 నిజం, న్యూస్ ప్రతినిధి: నేదునూరు అంగన్ వాడి సెంటర్ ను గురువారం అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ పరిశీలించారు. అంగన్ వాడి సెంటర్ లో విద్యార్థులకు అందిస్తున్న సేవలను సిడిపివో శాంతా శ్రీ నీ సెంటర్ లలో అందిస్తున్న సేవలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేదునూరులో సిడిపిఓ శాంతా శ్రీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శిశువు పుట్టిన ఆరు నెలల లోపు చిన్నపిల్లలకు తల్లిపాలను అందించాలని అన్నారు. తల్లిపాలు పిల్లల ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని అన్నారు. తల్లిపాలలో అనేక ఔషధాలు ఉంటాయని ఆమె తెలిపారు. శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలను తప్పకుండా తాగించాలనీ పేర్కొన్నారు. తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, ప్రత్యేక అధికారి సుజాత, లావణ్య ఇందిరా, యశోద, సుమతి, భారతమ్మ, షాజహాన్, సరస్వతి ఉపాధ్యాయులు తల్లులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ల నే పూజించండి

**- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం ఆగస్టు 8 నిజం, న్యూస్ ప్రతినిధి:మట్టి గణపతి ల నే పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులనే ఉపయోగించాలని ఆయన సూచించారు. నీటి కాలుష్యం, పర్యావరణ హానికరం, రసాయనాల వాడకం తగ్గుతుందని ఆయన అన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలు శిల్పులకు ఉపాధి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మట్టి వినాయక విగ్రహాల ద్వారా చెరువులో కలుషితం కాకుండా చేపలు మృత్యువాత పడకుండా ఉంటాయని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి మట్టి విగ్రహాలతోనే వినాయక చవితిని జరుపుకుందామని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను నెలకొల్పి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించే విధంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రతి గ్రామంలో మట్టి విగ్రహాలనే పూజించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



చేవెళ్ల, ఆగస్టు 08 (నిజం న్యూస్) :ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చేవెళ్ల మండలంలోని రేగడి ఘనాపూర్ లో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రేగడి ఘనాపూర్ గ్రామానికి చెందిన కండ్లపల్లి చెంద్రయ్య(65) తండ్రి పెంటయ్య లేబర్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తనకు ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కూతుళ్ల పెళ్లి ఇంకా కాలేదు. ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురైన చెంద్రయ్య ఈనెల 4వ తేదీన క్యూరో క్రాన్ అనే పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి, అక్కడి నుంచి వికారాబాద్‌లోని మీషన్ ఆస్పత్రికి తరలించారు. మళ్లీ అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం 9.30 సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు కండ్లపల్లి నర్సిములు(34) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన నిజాం కాలేజ్ విద్యార్థులు



మహేశ్వరం, ఆగస్టు 8 నిజం, న్యూస్ ప్రతినిధి: గత ప్రభుత్వం నిజాం కాలేజ్ విద్యార్థినిల కోసం, యూజీ విద్యార్థులకు, పీజీ విద్యార్థులకు వేరు వేరుగా హాస్టల్ భవనాలు కట్టించినప్పటికీ ప్రస్తుతమున్న యూజీ భవనంలో పీజీ విద్యార్థులకు 50 శాతం, యూజీ విద్యార్థులకు 50 శాతం కేటాయించడాన్ని నిరసిస్తూ గత 6 న ధర్నా చేస్తున్న అమ్మాయిలు మాజీ విద్యా శాఖ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసి గతంలో మీరిచ్చిన ఆదేశాలకు అనుగుణంగా 100 శాతం యూజీ విద్యార్థినులకు కేటాయించేలా చూడాలని విద్యార్థులు కోరారు. అమ్మాయిలు చీకట్లో కూడా చేసిన ధర్నా చేయడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, గతంలో ఉన్నటువంటి కేటాయింపుల మాదిరిగానే 100 శాతం యూజీ విద్యార్థినిలకు కేటాయించి అమ్మాయిలకు న్యాయం చేయాల్సిందిగా నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్ భీమా నాయక్ కు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.